17వ వసంతంలోకి
# సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శుక్రవారం 16 ఫిబ్రవరి 2024
పేజీలు : 16

## ఈవీఎంల మాక్‌పోలింగ్‌ను పరిశీలించిన కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

### మొదటి దశ ఎఫ్ఎల్‌సి విజయవంతంగా పూర్తైందన్న కలెక్టర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి15)ః వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గిడ్డంగి (ఈవీఎం) యంత్రాల మొదటి దశ పరిశీలన (ఎఫ్ఎల్ సి) పూర్తి అయిన అనంతరం నిర్వ హిస్తున్న మాక్ పోలింగ్ ప్రక్రియను గురువారం జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి పరిశీ లించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు (ఈవీ ఎం)ల మొదటి దశ పరిశీలన ప్రక్రియ వివిధ రాజ కీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మిగతా 3లో

## నేడు కాంగ్రెస్‌లో చేరనున్న

## జడ్పీ చైర్ పర్సన్ పట్నం సునీతా రెడ్డి



- గాంధీభవన్‌లో దీపా దాస్ మనిషి ఆధ్వర్యంలో కుమారుడు పట్నం రినీష్ రెడ్డితో కలిసి చేరనున్న జడ్పీ చైర్ పర్సన్
- తెలంగాణ పాలం నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని నిర్ణయం
- జడ్పీ చైర్ పర్సన్‌తో పాటు కాంగ్రెస్‌లో చేరనున్న ఉమ్మడి జిల్లా నుంచి భారీగా టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు
- కాంగ్రెస్‌లో చేరికపై వెనక్కి తగ్గిన ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ?

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి15)ః వికారాబాద్ జడ్పీ చైర్‌పర్సన్ పట్నం సునీతా మహేందర్ రెడ్డి నేడు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న తన అనుచరులు,బీఆర్ఎస్ ప్రజాప్రతి నిధులు, నాయకులతో కలిసి ఆమె నేడు నగరంలోని గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోనున్నారు.ఆమెతో పాటు ఆమె కుమారుడు పట్నం రినీష్ రెడ్డి కుడా కాంగ్రెస్‌లో చేరనున్నారు.ఆమె భర్త ప్రస్తుత బీఆర్ఎస్ నాయకుడు,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి మాత్రం కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు వెనుకడుగు వేసినట్లు తెలుస్తుంది.ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డిని "పట్నం దంపతులు"తమ కుమారుడు రీనిష్ రెడ్డితో కలిసి మార్యదపూర్వకంగా కలవడంతో "పట్నం" ప్యామిలీ మొత్తం కాంగ్రెస్ చేరుతారాని అందరూ భావించారు.కాని అనుహ్యాంగా జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి మాత్రమే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు గురువారం ప్రకటన రావడంతో అందరూ ఆశ్చర్యనికి గురయ్యారు.మరి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ఏందుకు వెనుకడుగు వేశారో అంతుచిక్కడం లేదు.ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరేందుకు వెనక్కి తగ్గడంతో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా మహేందర్ రెడ్డి ఏందుకు పార్టీ మారడం లేదనే చర్చ జరుగుతుంది.ఏది ఏమైనా కుటుంబంగా ఒక్కటిగా ఉన్న "పట్నం" ప్యామిలీ రాజకీ యంగా వీడినట్టేనని ప్రచారం జరుగుతుంది.

★తెలంగాణ పున:నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని కాంగ్రెస్‌లో చేరుతున్నఃజడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి

తెలంగాణ రాష్ట్రం పున:నిర్మాణంలో భాగస్వ్యామ్యం కావాలని సీఎం రేవంత్ రెడ్డి సారత్యంలో మిగతా 3లో

## పార్లమెంట్ ఎన్నికలు

# సజావుగా సాగాలి

### అధికారులకు భారత ఎన్నికల సంఘం సూచన



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15) : త్వరలో జరుగనున్న భారత పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేయాలనే విషయంపై కేంద్ర ఎన్నికల సంఘం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కీలక సూచనలు చేసింది. మిగతా 2లో

## హైకోర్టు ఆదేశాలతో...

# అక్రమాలపై ఆరా.!

- చెరువులు, కుంటల కబ్జాపై స్పెషల్ డ్రైవ్
- కమిషనర్ ఆధ్వర్యంలోని కమిటీ పరిశీలన



రంగా రెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15) : రంగారెడ్డి జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో చెరువులు, కుంటలకు చెందిన విలువైన భూములు కబ్జాకు గురయ్యాయనే విషయంపై గతంలో నమోదైన ఓ పిటీషన్‌పై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. జిల్లా పరిధిలోని శేరిలింగంపల్లి, సరూర్‌నగర్ ప్రాంతాల్లోని చెరువులు, కుంటలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఓ ప్రత్యేక కమిటీ సభ్యులుగా నియమితులైన అడ్వకేట్, కమీషనర్లు గాడి ప్రవీణ్ కుమార్, డిప్యూటీ సోలికిట్వర్ జనరల్ ఆఫ్ ఇండియా టి.శ్రీకాంత్ రెడ్డి, హైకోర్టు ప్రభుత్వ న్యాయవాది తదితరులు గురువారం నాడు జిల్లాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. హైకోర్టు సూచించిన మేరకు ఆక్రమణకు గురైనట్లు వచ్చిన సమాచారం మేరకు శేరిలింగంపల్లి మండల రెవెన్యూ పరిధిలోకి వచ్చే మదాపూర్ దుర్గం చెరువు, నానక్ రామ్ గూడలోని మేడికుంట చెరువు, అల్లాపూర్ సున్నంచెరువు, గౌలిదొడ్డిలోని గోసాయి కుంట చెరువు, నలగండ్లలోని పెద్ద చెరువు, గంగారంలోని పెద్ద చెరువులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జీ.హెచ్.ఎమ్.సీ లేక్ ప్రొటెక్షన్ అధికారి శివకుమార్ నాయుడు, ఎస్.ఈ.లెక్స్ అధికారి, రంగారె డ్డి జిల్లా భూ సర్వే విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు, శేరిలింగంపల్లి తహశీల్దార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే అత్యంత శక్తివంతుడు ప్రధాని మోడీ..

-మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్న దేశ ప్రజలు -అయోధ్య రామమందీరం దేశ ప్రజలకు అంకితం -చేరికల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ఈటల రాజేందర్ అధికారం ఉన్న లేకున్న మీతోనే ఉంటా -మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి.. మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి -మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం -500 మందితో కలిసి బీజేపీలో చేరిన ఎంపీపీ



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 15) ః ప్రపంచంలోనే అత్యంత శక్తివంతుడు ప్రధాని నరేంద్రమోడీ అని, దేశ ప్రజలు మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని చేరికల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. మిగతా 2లో

# ప్రపంచంలోనే అత్యంత శక్తివంతుడు ప్రధాని మోడీ..



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 15) ః ప్రపంచంలోనే అత్యంత శక్తివంతుడు ప్రధాని నరేంద్రమోడీ అని, దేశ ప్రజలు మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని చేరికల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి దంపతులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, అనుచరులు సుమారు 500మందితో కలిసి గురువారం బీజేపీలో చేరారు. చేవెళ్లలోని కేజీఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన చేరికల సమావేశంకు ముఖ్యఅతిథిగా చేరికల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ఈటల రాజేందర్ హాజరైయ్యారు. చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం సమక్షంలో పార్టీలో చేరగా ఈటల రాజేందర్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ....ప్రపంచంలోనే అత్యంత ప్రజాధరణ పొందిన వ్యక్తి నరేంద్రమోడీ అని తెలిపారు. మోడీ నాయకత్వంలో బీజేపీ ప్రతిష్ట శక్తిగా ఎదిగిందన్నారు. మోడీ పాలనను ప్రపంచ దేశాలు మెచ్చుకుంటున్నాయని, విదేశాలకు వెళ్లినప్పుడు ఆయనకు రెడ్‌కార్పెట్ వేస్తున్నారని తెలిపారు. సంకీర్ణ ప్రభుత్వంతో ఇబ్బందులు ఉంటాయన్న ఉద్దేశ్యంతో దేశ ప్రజలు పూర్తి మెజార్టీ ఇచ్చి కేంద్రంలో అధికారంలోకి తెచ్చారన్నారు. పేదల అభివృద్ధికి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, పేదలకు ఉచిత గ్యాస్, రైతులకు ఏడాదికి రూ. 6వేలు అందిస్తున్నారని తెలిపారు.కరోనా కష్టకాలం నుంచి ఇప్పటి వరకు దేశంలోని 80కోట్ల మంది ప్రజలకు మోడీ ప్రభుత్వం ఉచితంగా రేషన్ బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. కరోనా సమయంలో ప్రతి ఒక్కరికి ధైర్యం నింపారని, ప్రపంచంలోని వివిధ దేశాలకు కరోనా వ్యాక్సిన్ అందించే స్థాయికి తెచ్చారని చెప్పారు. మోడీకి ఎక్కడ వ్యతిరేకత లేదన్నారు. 2014లో 274సీట్లు, 2018లో 303సీట్లు వచ్చాయని, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లు ఇవ్వాలని ఆయన అడుగుతున్నారని తెలిపారు. నా కుటుంబం 140కోట్ల ప్రజలు అని భావించారన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఇచ్చిన హామీలు ఇవ్వకుండా దేశానికి సేవకునిగా ఉంటానని హామీ ఒకటే ఇచ్చారని ఈసందర్భంగా గుర్తు చేశారు. దేశ ప్రతిష్ట, ఆత్మగౌరవం ప్రపంచ చిత్రపటంలో నిలబెడుతా అని ప్రచారం చేశారని తెలిపారు. అన్ని మతాలను మెప్పించి సుప్రీం కోర్టులో తీర్పు వచ్చిన తర్వాత అయోధ్య రామమందిరం నిర్మించి దేశ ప్రజలకు అంకితం చేశారని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి ప్రధానమంత్రి మోడీకి బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు.

అధికారం ఉన్న లేకున్న మీతోనే ఉంటా ః మాజీ ఎంపీ కొండా

అధికారం ఉన్న లేకున్న మీతోనే ఉంటానని, మీ అందరితో కలిసి పనిచేస్తానని చేవెళ్ల పార్లమెంట్ మాజీ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ అభివృద్ధి జరగాలంటే కేంద్రంలో మరోసారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. రాజకీయాలు కాదు...ప్రజల అవసరాలే ముఖ్యమని నమ్మిన వ్యక్తి మోడీ అని కొనియాడారు. మోడీ ఎన్నికల్లో అబద్దాలు చెప్పరని, ఇవ్వని హామీలు అమలు చేస్తాడని మోడీపై నమ్మకంతో రెండుసార్లు గెలిపించారని, 3వ సారి కూడా భారీ మెజార్టీతో గెలిపించేందుకు దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఇటీవల 9వేల కోట్లు ఇచ్చి కాంగ్రెస్ అభివృద్ధి హామీలు అమలయ్యేలా చేశారని గుర్తు చేశారు. నాలుగుసార్లు సీఎం, రెండు సార్లు పీఎం చేసిన ఏకైక వ్యక్తి మోడీ అని పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు.

మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి ః మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం....

మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని తెలిపారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మోడీపై అందరికి నమ్మకం కలిగిందన్నారు. ముస్లీంలకు బీజేపీకి వ్యతిరేకం కాదని, ముస్లీంలు బీజేపీ ఓటు వేశారని తెలిపారు. క్రమశిక్షణకు మారుపేరు బీజేపీ పార్టీ అని, ఈ ఎన్నికల్లో బీజేపీని భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి, రాష్ట్ర నాయకులు ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పాండురంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అనంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కృష్ణాగౌడ్, శర్వలింగం, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## మూసీ నదిపై చేపడుతున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి : స్థానిక నాయకులు





గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మూసీ నదిపై జరుగుతున్న కబ్జాలపై చర్యలు తీసుకోవాలని నాయకులు సిహెచ్ సాయికుమార్, మైలారం రంజిత్, ఎర్పుల నర్సింగ్‌రావు, కొత్త ప్రవీణ్‌కుమార్, జీ.ప్రభాకర్‌లు మున్సిపల్ కమిషనర్ టి.ప్రవీణ్ కుమార్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు గురువారం మంచిరేవుల ఓఆర్ఆర్ సమీపంలోని మూసీ నది వద్ద కబ్జాల విషయమై కమిషనర్‌ను కలిసి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల ఓఆర్ఆర్‌కు ఆనుకొని ఉన్న మూసీ పరివాహక ప్రాంతాన్ని రాజపుష్ప ప్రాపర్టీస్ సంస్థ మట్టి, పెద్ద బండరాళ్లను మూసీ పరివాహక ప్రాంతంలో పోసి చదును చేస్తున్నారన్నారు. ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న ఈ పరివాహక ప్రాంతంలో పట్టపగలే బడా బాబులు కబ్జాకు యత్నిస్తుంటే ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు కనీసం నామమాత్రంగా కూడా చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ పరివాహక ప్రాంతంలో పనులను అధికారులు తక్షణమే నిలిపివేయాలని, లేనిచో మూసీ నది అంతరించిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. అధికారులు నిద్ర మత్తు వీడి మూసీ నదిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మూసీ నదిలో జరిగే పనులను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## దావుత్ ఖాన్ గూడ సర్వే నెంబర్ 2 భూ పోరాట దళితులు

**- మా బతుకంతా రోడ్ల మీదే ...మాకు న్యాయం చేయండి - మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి ని కలిసిన దావూద్ ఖాన్ గూడ బాధితులు**



బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 15); మా బతుకంతా రోడ్లపైనే గడు స్తుందని గత ఎనిమిది నెలల నుండి ఇక్కడే వంట చేసుకుని ముసలివారు పిల్లలు అందరూ రహదారులపై ఉంటున్నామని బడంగ్పేట్ దావూద్ ఖాన్ గూడ సర్వే నెంబర్ రెండు భూ పోరాట దళితులు మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి నీ కలిసి తమ గోడు వెళ్ళబోసుకున్నారు. గురువారం నాడు వారు లక్ష్మారెడ్డి ని కలిసి గత మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఇంటికి కార్యాలయానికి లెక్కలేనన్ని సార్లు వెళ్ళామని కానీ మాకు న్యాయం చేయలేదని అదే భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులకు స్థానిక బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 28 వ వార్డు కార్పొరేటర్ 540 గజాల జాగా కేటాయించారని మరొక లీడర్ ఎమ్మెల్యే పి ఏ పేరు మీద ప్లాట్ పెట్టి ఒక కోటి 50 లక్షలు కు అమ్ముకున్నారని మెయిన్ రోడ్డు ఉన్న జాగా మొత్తం కబ్జాలు పెడుతున్నారని 2018లో సబితా ఇంద్రారెడ్డి ని నమ్మి ఓట్లు వేసి గెలిపిస్తే దళితులను పాతాళంలోకి తొక్కిందని మా తల్లిదండ్రుల పుస్తెలు మెట్టెలు, బర్లు, గొర్రెలు అన్ని అమ్మి పన్నులు కడితే ఇప్పుడు మేము గూడు కోసం రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి వారి అనుచరులు మా జాగాలు కబ్జా చేశారు. మీరు సర్వే నిర్వహించి అక్రమ కట్టడాలు కూల్చివేసి ఉన్న భూమిని మా 300మంది చిత్రం కుటుంబ సభ్యులకు ఇచ్చి న్యాయం చేయాలని వారు కోరారు. దళితుల కు అండగా ఉంటానని సానుకులంగా స్పందించి మాజీ ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి కి వినేత్పత్రాన్ని సమర్పించుకున్నారు.ఈ కార్యక్రమంలో భూ బాధితులు మహిళలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలు

# సజావుగా సాగాలి

***మొదటిపేజీ తరువాయి...*** దేశ వ్యాప్తంగా జరిగే ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఎన్నికల సంఘం సూచించింది. ఈ విషయంపై గురువారం నాడు ఎన్నికల సంఘం టెక్నికల్ ప్రతినిధి సౌరబ్ రాయ్ ఆయా రాష్ట్రాలకు చెందిన జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సి-విజిల్ సాఫ్ట్ వేర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటర్లను ప్రలోభాలు పెట్టినా, ఓటరును భయభ్రాంతులకు గురి చేసిన, బలవంతంగా ప్రభావితం చేసిన సి-విజిల్ యాప్ ద్వారా ఎవరైనా సరే సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు. ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఎఫ్.ఎస్.టి. టీమ్ ద్వారా పట్టుబడిన నగదు, మద్యం, ఆభరణాలు మొదలైన వాటిపై యాప్ ద్వారా అప్‌లోడ్ చేసే అంశంపై వివరించారు. అదే విధంగా ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు నామినేషన్లపై కూడా వివరించడం జరిగింది. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ శశాంక, ఇ.ఆర్.ఓ‌లు, జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి

**- మండలానికి 2 కోట్ల 85 లక్షల నిధుల మంజూరు**

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకుర్ ప్రభాకర్ రెడ్డి**



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15) : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి జరుగుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యాక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. తలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాల అభివృద్ధికి రెండు కోట్ల 85 లక్షల నిధులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తన నిధుల నుండి మంజూరు చేశారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చసిన విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ భగవాన్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి మోహన్ రెడ్డిలతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యాక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో రెండు గ్యారెంటీలు అమలు చేశారని మరో రెండు నెలలో మిగతా పథకాలు అమలు చేస్తారని వారు తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని వారు అన్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి రెండు నెలల్లోనే ఒక మండలానికి రెండు కోట్ల 85 లక్షలు నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే కసిరెడి నాయణరెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి, మండలంలో అన్ని గ్రామాల ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాములు, మాజీ సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి, సోషల్ మీడియా అసెంబ్లీ ఇన్చార్జ్ అజీమ్, డీసీసీ కార్యదర్శి రవీందర్ యాదవ్, నరేష్‌ముదిరాజ్, బోల్ల యాదగిరిముదిరాజ్, శ్రావణ్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### పదవీ బాధ్యతలు చేపట్టిన బడంగ్‌పేట్ మున్సిపల్ కమిషనర్ జి.రఘు



బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 15); నూతనం గా బిఎంసి కమిషనర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన జి రఘు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు కొత్తగూడెం నుండి బదిలి పై వచ్చిన నూతన కమిషనర్ జీ.రఘు బిఎంసి కార్పొరేషన్ కమిషనర్ గా తన పదవీ బాధ్యతలు చేపట్టారు. కార్పొరేషన్ అధికారులు ప్రజాప్రతిని సహకారాలతో కార్పొరేషన్ ఎంతో అభివృద్ధికి తీసుకెళ్తానని ఆయన అన్నారు. రఘు గురువారం నాడు బడంగ్పేట్ లో పదవీ బాధ్యతలు చేపట్టారు.

# రైస్ మిల్లర్లు 2022-23 సీఎంఆర్ రైస్‌ను వెంటనే ఎఫ్‌సీఐకి అందించాలి

● జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



సమావేశంలో పాల్గొన్న అధికారులు,రైస్ మిల్లర్లు.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి15):2022-23 సంవత్సరంకు సంబంధించిన కాస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ను వెంటనే ఎఫ్‌సీఐకి డెలివరీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. గురువారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్‌లో పౌరసరఫరాల అధికారులు రైస్ మిల్లర్లతో సీఎంఆర్ రైస్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఫిబ్రవరి మాసంతం వరకు ప్రభుత్వం ప్రకటించిన విధంగా రైస్ మిల్లర్లు తమ వద్ద నిలువగా ఉన్న సీఎంఆర్ రైసును 100 శాతం ఎఫ్ సి ఐ కి ఇవ్వాలని ఆయన తెలిపారు. పౌరసరఫరాలో డిప్యూటీ తహసిల్దార్లు అందరూ ప్రతిరోజు మిల్లుల వద్దకు వెళ్లి సీఎంఆర్ డెలివరీ అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు.

నిర్దేశించిన సమయంలో డెలివరీ చేయకుంటే తక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేశ్వర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ కొండలరావు, పౌరసరఫరాల డిప్యూటీ తహసిల్దార్లు, రైస్ మిల్లుల సంఘం అధ్యక్షులు బాలేశ్వర గుప్తా, సెక్రటరీ శ్రీధర్ రెడ్డి, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ నూతన కమిషనర్‌గా భాద్యతలు స్వీకరించిన త్రిలేశ్వర్ రావు



నూతన కమీషనర్‌కు స్వాగతం పలుకుతున్న మేయర్ జక్క,కార్పోరేటర్లు



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15): పీర్జాదిగూడ నగర పాలక సంస్థ నూతన కమిషనర్ గా త్రిలేశ్వర్ రావు గురువారం కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మేయర్ జక్క వెంకట్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేయర్ కమిషనర్ ను షాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుభాష్ నాయక్, కౌడే పోచయ్య, దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు బైటింటి ఈశ్వర్ రెడ్డి, చెరుకు పెంటయ్య, జావీద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టుబడ్డ పేకాటారాయుళ్లు



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15): పేకాటా ఆడుతున్న వ్యక్తులు పట్టుబడ్డట్లు ఎస్ఐ అరవింద్ తెలిపారు. మోమిన్పేట్ శివారులో ఐదుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నరని సమాచారంతో వెళ్లి చూడగా అక్కడ వారు పట్టుబడ్డట్లు తెలిపారు. పేకాటలో వారి వద్ద రూ. 5, 810 లభించాయని, వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రజల కోసం నిస్వార్థమైన సేవ చేసిన మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు

● మాజీ ఎంపీపీ వీర్లపల్లి రజితరాజమల్లారెడ్డి ● స్ట్రీట్ లైట్లను ప్రారంభించిన మాజీ ఎంపీపీ వీర్లపల్లి రజితరాజమల్లారెడ్డి



స్ట్రీట్ లైట్లను ప్రారంభిస్తున్న మాజీ ఎంపీపీ వీర్లపల్లి రజితరాజమల్లారెడ్డి

మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15) :ఓట్లేసి గెలిపించిన ప్రజల కోసం ఐదు సంవత్సారాలు ప్రజలకు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు నిస్వార్థమైన సేవ చేశారని మేడ్చల్ మండల మాజీ ఎంపీపీ వీర్లపల్లి రజితరాజమల్లారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మండలంలోని లింగాపూర్ గ్రామం నుంచి బర్మాజిగూడ గ్రామం వరకు సుమారు 2 కిలో మీటర్ల మేర ఏర్పాటు చేసిన స్ట్రీట్ లైట్లను గ్రామ మాజీ సర్పంచ్ బైరి లక్ష్మీ సంజీవయ్య ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ప్రారంభించారు. అనంతరం మాజీ సర్పంచ్ బైరి లక్ష్మీసంజీవయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజల కోసం, గ్రామాభివృద్ధి కోసం ఎంత కృషి చేసినా తక్కువేనని అభిప్రాయం వ్యక్తం చేశారు. నా పదవికాలంలో దాతలు ఎర్రవల్లి రాంరెడ్డి, బైక్ జోన్ చంటిల సహకారంతో స్ట్రీట్ లైట్లు గ్రామంలోని ఎల్లమ్మ గుడి నుంచి బర్మాజిగూడ క్రికెట్ గ్రౌండ్ వరకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు జితేందర్ సింగ్, నవీన్, గ్రామస్తులు బి.సంజీవ, డి.మహేందర్, పి. సంజీవ, డి.వెంకటేష్, ఎస్.మల్లేష్, యు.రవి, కే.నర్సింగ్, కే.యాదగిరి, డి.అఖిల్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి



కీసర, మేజర్ న్యూస్ : నాగారం మున్సిపాలిటి లోని ఇందిరా ప్రియదర్శిని కాలనీలో సంతు సేవాలాల్ మహారాజ్ 285వ, జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి, వార్డ్ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఈవీఎంల మాక్‌పోలింగ్‌ను పరిశీలించిన కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి...** (12) మంది ఈసీఎల్‌కు చెందిన సాంకేతిక నిపుణుల ఆధ్వర్యంలో సుమారు (80) సిబ్బందితో బుధవారం ఎఫ్ఎల్ సీ ప్రక్రియ ముగిసింది. ఎఫ్ఎల్సీ నిర్వహిస్తున్న సాంకేతిక నిపుణులతో ఇప్పటి వరకు జరిగిన ప్రక్రియ, మాక్ పోలింగ్ పై వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 5వ తేదీ నుంచి మొదలైన ఈ ప్రక్రియ ఎన్నికల నిబంధనలను ప్రకారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్ల మొదటి దశ పరిశీలన పూర్తయిందని తెలిపారు. గురువారం నిర్వహించిన మాక్ పోల్ ఓటింగ్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ పరిశీలనలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాస్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు కాంగ్రెస్‌లో చేరనున్న జడ్పి చైర్ పర్సన్ పట్నం సునితా రెడ్డి

**మొదటిపేజీ తరువాయి...** కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు హ్యాట్రిక్ జడ్పి చైర్ పర్సన్ పట్నం సునీతారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి తన కుమారుడు పట్నం రినీష్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి గాంధీభవన్‌లో శుక్రవారం (16 ఫిబ్రవరి 2024) మధ్యాహ్నం 12 గంటలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జీ దీపాదాస్ మున్షీ,సీఎం రేవంత్ రెడ్డి గా సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. నేడు ఉదయం 10:00 గంటల వరకు ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ నివాసానికి తరలి రావాలని పిలుపునిచ్చారు. ఇంటి నుంచి గాంధీ భవన్‌కు కార్యకర్తలుతో ర్యాలీగా బయలు దేరి కాంగ్రెసులో చేరుతున్నట్లు ప్రకటించారు.

# వికారాబాద్ డిపిఆర్ఓ ఎండి. అరిపుద్దీన్ బదిలీ

● వికారాబాద్ కొత్త డిపిఆర్ఓగా సిహెచ్. చెన్నమ్మ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్( ఫిబ్రవరి15): వికారాబాద్ డిపీఆర్ఓగా పనిచేస్తున్న ఎం.డి. అరిపుద్దిన్‌ను బదిలీ చేస్తూ ఐ&పిఆర్ కమిషనర్ హనుమంతరావు గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో జోగులాంబ గద్వాల జిల్లా డిపిఆర్ఓగా పనిచేస్తున్న సిహెచ్.చెన్నమ్మను నియమించారు.

# 'ఆసరా'తో ఆదుకోవాలని వృద్ధురాలి ఆవేదన



మంగలి నర్సమ్మ, చిట్లపల్లి

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15): కొడంగల్ మండలంలోని చిట్లపల్లి గ్రామానికి చెందిన మంగలి నర్సమ్మ పింఛన్ ఇప్పించాలని ఆవేదన వ్యక్తం చేస్తుంది. తన భర్త చనిపోయి 4 సంవత్సరాలు అవుతుందని, ఆసరా పింఛన్ కోసం అధికారుల చుట్టూ తిరిగి వేసారి పోయాయని వాపోయింది. పింఛన్ ఇప్పించాలని పలుమార్లు దరఖాస్తు చేసుకున్నా.. అధికారులు తన గోడును పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని, ఇప్పటికైనా అధికారులు తనకు ఆసరా పింఛన్ అందించి ఆదుకోవాలని కోరారు.

# తండ్రిని హత్య చేసిన కొడుకు

● చంద్రాయన్‌పల్లిలో ఘటన



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15): సొంత కొడుకు తండ్రిని చంపిన ఘటన చంద్రాయన్‌పల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ అరవింద్ తెలిపిన వివరాల ప్రకారం... చంద్రాయన్‌పల్లి గ్రామానికి చెందిన పుంటికూర నర్సిములును అతని కొడుకు అనంతరాములు కత్తితో దాడి చేసిన హత్య చేసినట్లు గుర్తించామన్నారు. మృతుడు నర్సిములు తరుచూ తన భార్య గొడవ పడడంతో తన కొడుకు హత్య చేసినట్లు తెలిపారు. ఈ మేరకు పుంటికూర అంజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కత్తిపోట్లతో మృతి చెందిన దృశ్యం

# సమిష్టి కృషితోనే గ్రామాభివృద్ధి సాధ్యపడుతుంది

- నర్సాయపల్లి గ్రామప్రత్యేక అధికారి డాక్టర్ గ్యార శేఖర్ అధ్యక్షతన గ్రామసభ
- ముఖ్య అతిధిగా హాజరైన ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్
- వీధిలైట్లు, తాగునీటి పైప్‌లైన్ మరమ్మత్తులతో పాటు వివిధ సమస్యల పరిష్కారానికి తీర్మాణం
- ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధుల సమిష్టితో నర్సాయపల్లిని అభివృద్ధి చేసుకుందామన్న పాండుగౌడ్





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15): ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారుల సమిష్టి కృషితోనే గ్రామాభివృద్ధి సాధ్యపడుతుందని మాడ్గుల ఎంపిటిసి సభ్యులు, ఎంపిటిసిల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్ అన్నారు. ప్రజల భాగస్వామ్యం, పర్యవేక్షణ ఉన్నప్పుడే అభివృద్ధి పనులు ఆశించినరీతిలో జరిగి సమస్యలు వైదొలుగుతాయని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం నర్సాయపల్లి గ్రామపంచాయతిలో గురువారం గ్రామ కార్యదర్శి అబ్దుల్ బారీ ఆధ్వర్యంలో మండల పశువైద్యాధికారి, గ్రామపంచాయతి ప్రత్యేక అధికారి డాక్టర్ గ్యార శేఖర్ అధ్యక్షతన గ్రామ సభ ఏర్పాటుచేశారు. ఈ గ్రామసభకు స్థానిక నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరుకాగా ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతి పరిధిలోని అన్ని వార్డులలో వీధిలైట్ల పునరుద్ధరణ, తాగునీటి పైప్‌లైన్ స్వల్ప మరమత్తులు తక్షణమే చేపట్టాలని, వారానికోమారు గ్రామంలోని అన్ని వార్డులలో దోమల నివారణకు ఫాగింగ్ కార్యక్రమాన్ని నిర్వహించాలని తీర్మాణించారు. అదేవిధంగా గ్రామపంచాయతిలో పనిచేస్తున్న నలుగురు సిబ్బందితో పాటు అధనంగా పనిచేస్తున్న మరో సిబ్బందితో కలిపి మొత్తం 5మందికి నెలనెలా వేతనాలు సక్రమంగా చెల్లించాలని, గ్రామపంచాయతి ఆధ్వర్యంలో చెత్త ట్రాక్టర్‌ను రోజు తప్పించి రోజు అన్ని కాలనీలలో క్రమంగా నడుపాలని గ్రామసభలో నిర్ణయించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్ మాట్లాడుతూ సమిష్టి కృషితోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని, నర్సాయపల్లి గ్రామాభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి అధికారులు చేపట్టే చర్యలకు ప్రజలంతా సహకరించాలని కోరారు. కాలనీలలో సమస్యలుంటే ప్రజలు నేరుగా తన దృష్టికి గాని ప్రత్యేకాధికారి డాక్టర్ శేఖర్ దృష్టికి గాని తెస్తే వెంటనే వాటి పరిష్కారానికి కృషిచెస్తామని పాండుగౌడ్ వివరించారు. అనంతరం ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్, ప్రత్యేక అధికారి డాక్టర్ శేఖర్, కార్యదర్శి బారీతో కలిసి స్థానిక మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యతతో వంటకాలను అందించాలని వంట ఏజెన్సీ నిర్వాహకులకు వారు సూచించారు. ఈ గ్రామసభలోఅంగన్‌వాడీ టీచర్ అనిత, స్థానిక నాయకులు కడారి రాజు, కడారి వాసుదేవ్, బండ రమేష్, రెడ్డిరెడ్డి సీతారెడ్డి, జగత్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, గ్రామస్థులు, పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మైసిగండిలో ఘనంగా సంత్ సేవాలాల్ జయంతోత్సవం

- ముఖ్య అతిధిగా హాజరైన టిపిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు
- సేవాలాల్ చిత్రపటానికి భోగ్ బండార్‌తో పూజలు నిర్వహించిన గిరిజన సంఘాల నాయకులు





కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15): కడ్తాల్ మండలం మైసిగండి సమీపంలోని ఎస్‌పినాయక్ ఫంక్షన్‌హాల్ ముందర శ్రీశైలం– హైద్రాబాద్ జాతీయ రహదారి పక్కన గురువారం గిరిజన, బంజారాల ఆరాధ్యులు సంత్‌సేవాలాల్ జయంతోత్సవ కార్యక్రమాన్ని గిరిజన సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి సభ్యులు, ఆమనగల్లు సింగిల్‌విండో మాజీ చైర్మన్ ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిధిగా హాజరుకాగా మండలంలోని వివిధ తాండాలకు చెందిన గిరిజన నాయకులు, మహిళలు భారీ ఊరేగింపుగా చేరుకొన్నారు. ఈ సందర్భంగా భోగ్ బండార్ కార్యక్రమంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆయా తాండాల నుండి వాహనాలతో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జవహర్‌లాల్ నాయక్, బాల్‌రాంనాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేతావత్ హీరాసింగ్‌నాయక్ వివిధ తాండాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# బంజారాల ఆరాధ్యులు సంత్ సేవాలాల్ మహారాజ్ - చాకలిదానిగుట్టతాండ మాజీ సర్పంచ్ రాజునాయక్



నందిగామ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15): సంత్‌సేవాలాల్ మహరాజ్ చూపిన మార్గం లంబాడీలు, బంజారాలకు శిరోధార్యమని నందిగామ మండలం చాకలిదానిగుట్టతాండ మాజీ సర్పంచ్ జఠావత్ రాజునాయక్, గిరిజన సంఘాల నాయకులు విజయ్‌నాయక్‌లు అన్నారు. ఆధ్యాత్మిక గురువు, బంజారాల సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షకుడు బంజారా జాతిని సన్మార్గంలో నడిపిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహరాజ్ అని వారు కొనియాడారు. చాకలిదానిగుట్టతాండలో గురువారం సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజునాయక్, గిరిజన సంఘాల నాయకులు విజయ్‌నాయక్‌లు హాజరై స్థానిక నాయకులతో కలిసి సేవాలాల్ చిత్రపటంకు పూజలు నిర్వహించి బోగ్ బండార్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవాలాల్ మహరాజ్ చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హింస పాపమని, మత్తు, ధూమ పానం శాప మని హితబోధ చేసి బంజారాలకే కాకుండా యావత్తు జాతికి ఆయన ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. సేవాలాల్ మహరాజ్ బంజార జాతి పరువు ప్రతిష్టల కోసం అహింస సిద్ధాంతాలకు పునాది వేసి ఆచరించి చూపించిన మహనీయుడన్నారు. బంజారా జాతిని సన్మార్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహారాజ్ అవతరించారనీ, సేవాలాల్ మహరాజ్ బోధనల ద్వారా బంజారా జాతి పురోగమిస్తుందని మాజీ సర్పంచ్ రాజునాయక్, నాయకులు విజయ్‌నాయక్‌లు అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు చంద్రు నాయక్, జటావత్ సోమ్ల నాయక్, గణేష్ నాయక్, లక్ష్మణ్ నాయక్, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15): బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 285 జయంతి విస్లావత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో వేడుకలను గురువారం కందుకూరు మండల కేంద్రంలో అధికారికంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని 18 తండాల నుండి గిరిజన బంజారా ప్రజలు అధిక సంఖ్యలో శోభయాత్రగా మండల కేంద్రానికి చేరుకున్నారు మండల కేంద్రంలో ఆర్డిఓ కార్యాలయము నందు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి భోగ్ బండారో కార్యక్రమానికి మండల తాసిల్దార్ గోపాల్, ఎంపీడీవో బాణావత్ సరిత ఆధ్వర్యంలో బంజారులంతా లంబాడి బంజారా వేషధారణలో అలరించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రఘురాం రాథోడ్, సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీంలాల్ పవార్, సేవాలాల్ సేన రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర రాజు నాయక్, బంజారా కవి రామావత్ దేవ్ సింగ్ నాయక్, బంజారా సీనియర్ నాయకులు సభావత్ కృష్ణ నాయక్, మాణిక్యం నాయక్, మూడవత్ గోవర్ధన్ నాయక్, సభావాట్ జయేందర్, రామావత్ శివ నాయక్, శంకర్ నాయక్, హరిలాల్, బాణావత్ బాలు, కిషన్, రవి నాయక్, జైపాల్ నాయక్, దేవేందర్ నాయక్, సంతోష్ నాయక్, శ్రీకాంత్ నాయక్, రామావత్ హేమ్ల నాయక్, సంతోష్, మోహన్, రమేష్, అమరేందర్, శంకర్ నాయక్, రాము నాయక్, శ్రీను నాయక్, భీక్కు నాయక్ గోవింద్ నాయక్, జటావత్ రవీందర్ నాయక్, బజ్జు నాయక్, ప్రేమ్ నాయక్, దేశ్వ నాయక్, క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# చుక్కాపూర్ గ్రామంలో ప్రత్యేక గ్రామసభ

చెడు వ్యసనాలపై యువతకు అవగాహన - ప్రత్యేక అధికారి సిహెచ్ రాజు



తలకొండపల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15) : మండల పరిదిలోని చుక్కపూర్ గ్రామ పంచాయతీ కార్యాల యం ఆవరణలో గురువారం గ్రామ ప్రత్యేక అధికారి శ్రీ సిహెచ్ రాజు ఆధ్వర్యంలో సమాజంలో యువతపై దుష్ప్రభావం చూపుతున్న మద్యపానం, గుట్కా, డ్రగ్స్ వంటి వాటిపై అవగాహన కోసం ప్రత్యేక గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి సిఎచ్ రాజు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలువాటుపడి తమ జీవితాలను నాశనం చేసుకొకుండా తమ భవిషత్, ఉన్నత శిఖరాలకై ఆలోచిస్తు రాబోయే తరాలకు ఆదర్శవంతంగా ఎదగాలని ఆయన యువతకు సూచించారు. మద్యపానం, గుట్కా, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని అలాంటి వాటి దూరంగా ఉండాలని, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలకు యువత ఒక్కసారి అలవాటుపడితే, జీవితం అందకారం అవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వందన శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ కిష్టమ్మ, మాజీ ఉప సర్పంచ్ జక్క శ్రీనివాస్ రెడ్డి, గ్రామస్థాయి అధికారులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గోన్నారు.

# పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న రేణురెడ్డి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (పిబ్రవరి 15) : మండల పరిదిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన చింతనూరు మోహన్ బాబు కూతురి పుట్టినరోజు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె రేణు రెడ్డి పాల్గోని చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హరి కిషన్ రెడ్డి, అంజన్ రెడ్డి, రాహుల్, శివకుమార్ గౌడ్, మండల కృష్ణయ్య, చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

# ఊరేంటి తండాలో సేవాలాల్ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ

● పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి15):పెద్దేముల్ మండల పరిధిలోని ఊరేంటి తాండాలో సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవములో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామంలో సేవాలాల్ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ చేశారు. గ్రామంలో ని బంజారా యువకులు మాజీ ఉప సర్పంచ్ గోపాల్, సురేష్, రతన్ లు ఈ విగ్రహ ఆవిష్కరణలో ముఖ్య పాత్ర పోసించారు. ఊరేంటి తండాలో పండగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.....

బంజారా జాతికి సేవాలాల్ మహారాజ్ ఎన్నో సేవలు చేశారు అని, ఎక్కడో అడవి ప్రాంతాలల్లో నివాషించే బంజారా జాతిని చైత న్య పరిచారు.

కావున బంజారా యువకులు చైతణ్య వంతులై మంచి చదువులు చదివి ఇంకా ఉన్నత స్ధానానికి ఎదగాలని,మధ్యానికి బానిసలు కాకూడదు అని, బంజారా జాతికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని, ముఖ్య మంత్రి రాబోయే రోజుల్లో సేవా లాల్ మహారాజ్ జయంతికి అధికారికంగా సెలవును కూడా ప్రకటిస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ దారా సింగ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అద్యక్షురాలు శోభా రాణి, కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు కొండాపురం గోపాల్ వర్కింగ్ ప్రసిడెంట్ ప్రవీణ్ కుమార్, ఆనందాచారీ,ఊరంటి తండా మాజీ సర్పంచ్ తొప్యా నాయక్, దన్ షింగ్, శివరాం,నాయకులు మాంబపూర్ నారాయణ్ రెడ్డి, ఎల్లా రెడ్డి, మహిపాల్ రెడ్డి, జితేందర్ రెడ్డి,లొంకా నర్సిములు,రాము నాయక్ వెంకట్ రెడ్డి, అడికిచర్ల, బస్వరాజ్ వివిధ గ్రామాల నాయకులు పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్

● బంజారాల అభ్యున్నతికి సంత్ సేవాలాల్ మహారాజ్ కృషి మరవలేనిది ● పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న మేయర్‌జక్క

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15): గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అని పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి నేపథ్యంలో బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేడిపల్లిలో గురువారం నిర్వహించిన వేడుకలో మేయర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతదేశం గర్వించదగ్గ ఆధ్యాత్మిక వేత్తల్లో సేవాలాల్ ఒకరని, సంచార జాతులుగా కొండ కోనల్లో నివసిస్తూ నాగరిక జీవనానికి దూరంగా ఉంటున్న బంజారాలకు తండాల పేరుతో స్థిరనివాసం కల్పించిన మహనీయులని కొనియాడారు. బంజారాలకు సమాజంలో సాంఘిక సమానత్వం కల్పించేందుకు, వారు ఆర్థికంగా స్థిరపడేందుకు వారిలో ని శక్తి యుక్తులను వెలికితీసేందుకు. చైతన్యం, ఉత్సాహం రగిల్చిన అభ్యుదయవాది సేవాలాల్ సేవలు మరువలేనివాని,బంజారా జాతుల ఉద్ధరణకు వ్యవసాయంపై అవగాహన మద్యం పానం, దూమపానం నష్టాలు వివరించి స్వజాతిని పశుపోషణ. ప్రకృతి ఆరాధన వైపు మళ్ళించారన్నారు. బంజారాల్లో జ్ఞానజ్యోతి వెలిగించి వారి ఆరాధ్య దైవంగా కొనియాడబడుతున్నారని అన్నారు. సంత్ సేవాలాల్ సేవలు అందరూ స్మరించుకునేలా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సేవాలాల్



జయంతిని అధికారికంగా నిర్వహించడంతో పాటు తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి అభివృద్ధి చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. బంజారా భవనాన్ని నిర్మించి బంజారాల జీవన విధానం, సంస్కృతి తెలిపే విదంగా గ్యాలరీలు ఏర్పాటు చేశారన్నారు. ఈ వేడుకలో కార్పొరేటర్లు హరిశంకర్ రెడ్డి, కె. సుభాష్ నాయక్. బైటింటి శారద. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి. నాయకులు పాశం బుచ్చి యాదవ్, ఈశ్వర్ రెడ్డి, చెరకు పెంటయ్య తదితరుల పాల్గొన్నారు.



# బంజార భవనానికి రూ.25 కోట్లు మంజూర్ చేయాలి

● సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ● మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



సంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15): గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీశ్రీ సంత్‌సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాల్లో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు. గురువారం జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఆయన గిరిజనులతో కలిసి సేవాలాల్ మహారాజ్, మరియమ్మ చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ పాలనలో కొడంగల్‌లో బంజార భవన నిర్మాణానికి 2 ఎకరాల 15 గుంటల భూమి కేటాయించడంతో పాటు రూ.1కోటి 50 లక్షలు మంజూర్ చేయడం జరిగింని తెలిపారు.

ప్రస్తుతం కొడంగల్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన రేవంత్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టడంతో ఆలయ నిర్మాణానికి రూ.5 కోట్లు, బంజార భవనానికి రూ.20 కోట్లు మంజూర్ చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా నియోజకవర్గ పరిధిలోని బొట్లవనితండాలో సేవాలాల్ మహారాజ్, మరియమ్మ మాత మహాభోగ్ పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్, జడ్పీటీసీ కోట్ల మహిపాల్, గిరిజన సంఘం నాయకులు దేశ్యానాయక్, రామునాయక్, తార్యానాయక్, అన్నుబాయి, నెహ్రూనాయక్, రాజునాయక్, సోమ్‌నాథ్, నర్సింహా, బీఆర్ఎస్ నాయకులు కోట్లయాదగిరి, తిరుపతయ్య, శ్రావణ్‌గౌడ్, ఎండీ.అంజద్, మోతిబాయి, రవిగౌడ్, ఎండీ.సలాం, శంకర్, బాలునాయక్, రవినాయక్, పోల్యారాజు, సురేశ్, విష్ణు, రమేశ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ ఎస్పీ ఎన్.కోటిరెడ్డికి రెడ్డికి

# రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ నోటీసులు

● ఎస్సీ,ఎస్టీ,అట్రాసిటి కేసులో నింధితులను అరెస్ట్ చేయడంలో జాప్యంపై నోటీసులు జారీ చేసి వివరణ కోరిన ఎస్సీ,ఎస్టీ కమిషన్ ● ఎస్సీ,ఎస్టీ కేసుల్లో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు ● బాధితుడు,బీఆర్ఎస్ నాయకుడు బూమోళ్ల కృష్ణయ్య

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి15): రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ వికారాబాద్ జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డికి నోటీసులు జారీ చేసింది.ఎస్సీ,ఎస్టీ అట్రాసి టి కేసులో నింధితులను అరెస్ట్ చేయడంలో జాప్యం చేస్తుండటంతో కమిషన్ నోటీసులు జారీ చేసి 30 రోజుల్లో విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఎస్పీ కోటిరెడ్డిని ఆదేశించింది. ఫిబ్రవరి 2న వికారాబాద్ పట్టణంలోని గౌలికార్ నర్సింగ్ ఫంక్షన్ హాల్‌ల్లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ దళిత నాయకులు, భూమోల్ల కృష్ణయ్యపై, ధారూర్ మండలం ఎబ్బనూర్ మాజీ సర్పంచ్ పి.శ్రీకాంత్ రెడ్డి ,అలాగే మర్పల్లి మండలం రావులపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్. శ్రీకాంత్ రెడ్డి మరియు వారి అనుచరుల తో కలిసి వికారాబాద్ బీఆర్ఎస్ పార్టీ సమావేశం వేదికపై నుండి భూమోల్ల కృష్ణయ్యను కులం పేరుతో దూషించి,అవమానపరిచి, చంపుతామని బెదిరించి,దాడి చేయాడాన్ని సమావేశం నుండి మెడలు పట్టి కిందికి నెట్టివేయడాన్ని నిరసిస్తూ బి.కృష్ణయ్య స్థానిక వికారాబాద్ పీఎస్‌లో ఎస్‌హెచ్‌ఓకు,వికారాబాద్ డీఎస్పీకి, అలాగే వికారాబాద్ జిల్లా ఎస్పీకి అదే రోజు పిర్యాదు చేయడం జరిగింది. అయినా పోలీసులు నేటికీ దాడికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి, రిమైండ్ చేయడంలో నిర్లక్ష్యం వహించడంతో బాధితుడు బి.కృష్ణయ్య వికారాబాద్ పోలీస్ అధికారులపై తగిన సాక్షాదారాలతో, వీడియోలతో, ఫోటోలతో, పేపర్ క్లిప్పింగ్స్ తో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్‌ను ఆశ్రయించారు.అందుకు స్పందించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ వికారాబాద్ జిల్లా ఎస్పీకి వెంటనే ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, సమగ్ర దర్యాప్తు చేసి, 30 రోజుల్లో విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని కమిషన్ ఆదేశాలు జారీ చేసింది.లేదంటే తర్వాత జిల్లా ఎస్పీ కోటిరెడ్డి స్వయన కమిషన్ ముందు హాజరు కావాల్సి ఉంటుందనీ తీవ్రంగా హెచ్చరించింది.ఈ సందర్భంగా బి.కృష్ణయ్య ప్రకటనలో మాట్లాడుతూ....వికారాబాద్ జిల్లాలో ఎస్సీ,ఎస్టీ కేసుల విషయంలో, ఎస్సీ, ఎస్టీ ల పట్ల పోలీసు అధికారుల తీరు ఏమాత్రం బాగాలేదని, నిర్లక్ష్యంగా ఉంటున్నారని అన్నారు.రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలోగ్గుతున్నారని, దళితులపై దాడులు జరిగిన పట్టించుకోవడంలేదని విమర్శించారు.తనపై జరిగిన దాడి విషయంలో 15 రోజులు గడుస్తున్న అగ్రవర్ణ పోలీస్ అధికారులు ఇంకా కేసు నమోదు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పని పరిస్థితుల్లోనే తను ఎస్సీ,ఎస్టీ కమిషన్ను ఆశ్రయించాల్సి వచ్చిందని తెలిపారు.ఒకవేళ పోలీసు అధికారుల తీరు మారకపోతే, ఇలాగే కొనసాగితే, త్వరలోనే తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం హైకోర్టు ను ఆశ్రయిస్తానని తెలిపారు.ఇప్పటికైనా జిల్లాలో పోలీసు అధికారుల తీరు మారలని, బాధితులకు తగిన న్యాయం చేయాలని ఆయన కోరారు.

# గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం అండ

తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



సేవా లాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (పిబ్రవరీ 15): గిరిజనుల అభివృద్ధి కి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటూ ముందుకు సాగుతుందని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు వారి అభివద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తుందని ఆయన అన్నారు. తాండూరు పట్టణంలోని బాలాజీ ఆస్పత్రి పక్కన గల సేవలల్ మహారాజ్ జయంతి వేడుకల్లో గురువారం నాడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... సేవాలల్ మహారాజ్ ఎన్నో త్యాగాలు చేశారని ఆయన గుర్తు చేశారు. గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపాలని తండల రూపంలో ర నివాసం ఏర్పాటు ఉండే విధంగా అలవాటు చేసి జీవనోపాధి కలిగే మార్గాలను బోధించాడు అని అన్నారు. తాండూరు ప్రాంతంలో బంజారా భవన్ ఏర్పాటుకు కట్టుబడి ఉన్నామని ఆయన అన్నారు. అన్నీ విధాలుగా అండగా ఉంటామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేతలు దరాసింగ్, డాక్టర్ సంపత్ కుమార్, వాసు పవర్ నాయక్, ప్రభాకర్ గౌడ్ తో పాటు వివిధ మండలాల కు చెందిన నేతలు పాల్గొన్నారు.

# మోడీ పథకాలు దేశానికి ఆదర్శం..

## -కాంగ్రెస్ బాయ్‌కాట్ నినాదంతో ప్రచారం..
## -ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి..





చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 15) ః ప్రదాని మోడీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు నచ్చి బీజేపీలో చేరినట్లు చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి 500మందితో కలిసి ఆమె ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీలో చేరారు. అంతకుముందు షాబాద్ చౌరస్తా నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.... బీజేపీ చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్శితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఆయోద్యలో రామమందిరం నిర్మిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓర్చుకోలేకపోతున్నారని మండిపడ్డారు. 20శాతం ఉన్న ముస్లీం ఓట్ల కోసం 80శాతం ఉన్న హిందువులను కాంగ్రెస్ పార్టీ వదులుకుంటుందన్నారు. బీజేపీ ఎక్కడ ముస్లీంలకు వ్యతిరేకం కాకపోయిన కాంగ్రెస్‌పార్టీ రెచ్చగొట్టి రాజకీయం చేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీని బాయ్‌కాట్ అనే నినాదంతో రాబోయే ఎన్నికల్లో ప్రచారం చేసి బీజేపీని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అందరం కలిసికట్టుగా బీజేపీకి అండగా ఉండాలని తెలిపారు. మండలంలో తాను ఎంపీపీగా ఉండి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయడంతో పాటు దామరిగిద్ద ఎంపీటీసీ పరిధిలో రూ.40లక్షలతో ఫంక్షన్‌హాల్ నిర్మించడం జరిగిందన్నారు. రియల్‌ఎస్టేట్ వ్యాపారాల్లో డబ్బులు సంపాదించిన కొందరు రాజకీయం కోసం యువతను చెడగొడుతున్నారని, డబ్బులు ఎక్కువగా ఖర్చు చేసి యువతను మద్యానికి బానిస చేస్తున్నారని విమర్శించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను మధ్యానికి బానిసలు కాకుండా చూడాలని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు.

బీజేపీలో చేరిన వారు....

మాజీ ఎంపీపీ విజయభాస్కర్‌రెడ్డి, యువనేత డాక్టర్ వైభవ్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జంగం శివానందం, దేవునిఎర్రవల్లి మాజీ సర్పంచ్ సామ మాణిక్యరెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ వెంకటమ్మవితలయ్య, నాంచేరి మాజీ సర్పంచ్ అమరేందర్, మల్లారెడ్డిగూడ మాజీ ఉపసర్పంచ్ రాధికవెంకటేష్, ఊరెళ్ల గ్రామ అధ్యక్షులు యాదయ్య, బీఆర్ఎస్, ఉద్యమకారుడు నాగార్జున్‌రెడ్డి, బస్తేపూర్ మాజీ సర్పంచ్ జంగయ్య, ధర్మసాగర్ మాజీ ఉపసర్పంచ్ రాజీరెడ్డి, జాలగూడెం మాజీ సర్పంచ్ అనురాధఅమర్‌నాథ్‌రెడ్డి, బీఆర్ఎస్ బీసీసెల్ అధ్యక్షులు రాములు, నాయకులు వెంకటేష్, దేవర మోహన్‌రెడ్డి, రాజు,దయల రఘు, తంగడపల్లి శేఖర్, మల్గారి చంద్రశేకర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, మచ్చేందర్, భార్గవ్‌రెడ్డి, సాయికిరణ్, సందీప్‌రెడ్డి, మల్లారెడ్డి, శశిపాల్‌రెడ్డి, గుర్రాల శ్రీనివాస్‌రెడ్డి, కావలి నవీన్, రఘు, శ్రీనివాస్ తదితరులు చేరారు.

## అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన చైర్మన్ మధమోహన్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి15): తుక్కుగూడ మున్సిపాలిటీలో భూగర్భ డ్రైనేజీ పనులను మూడు లక్షల రూపాయాలతో గురువారం చైర్మన్ కంటేకార్ మధుమోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ..తుక్కుగూడ మున్సిపాలిటీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రజల సమస్యలను ఏప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని చైర్మన్ తెలిపారు.కార్యక్రమంలో కౌన్సిలర్ బోధ యాదగిరి రెడ్డి, రాగణమోని మల్లేష్ , జాపాల శ్రీనివాస్ చారి, జి జయ ప్రకాష్, ఎస్ రవి ,మహిళలు తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి, పారిశుధ్య పనులపై కడ్తాల్‌లో గ్రామసభ



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15): కడ్తాల్ గ్రామపంచాయతిలో ఈనెల 7 నుండి 14వరకు చేపట్టిన వివిధ అభివృద్ధి పనులతో పాటు పారిశుధ్య పనుల నిర్వాహణపై గురువారం ప్రత్యేక అధికారిణి, ఎంపిడిఓ సుజాత అధ్యక్షతన గ్రామసభ ఏర్పాటుచేశారు. ఈ గ్రామసభకు ఎంపిటిసి సభ్యులు, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా గౌరవాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి ఆనంద్‌లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, పారిశుధ్యం, మంచినీటి సరఫరా, వీధి దీపాలు తదితరాలకు సంబంధించి చర్చించారు.ఈ సందర్భంగా ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు స్థానికంగా ఏవైనా సమస్యలుంటే తమదృష్టికి తెస్తే అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఆనంద్, గ్రామపంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, వివిధ శాఖల ఉద్యోగులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యార్ధులకు సీతారాం దూళిపాళ పుణ్య దంపతుల సేవ



మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15)ః మణికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి చదువుతున్న 206 మంది విద్యార్ధులకు సాయంత్రం అదనపు తరగతులు నిర్వహించడానికి ముందుగా విద్యార్ధులు ఆకలితో అలమటించకుండా సరియైన సమయానికి మణికొండలోని ఆల్ కాలనీ ఫెడేరేషన్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ పుణ్య దంపతుల యొక్క పెండ్లి రోజు సందర్భంగా హల్దిరామ్ ముర్మర ప్యాకెట్లు వీఆర్ ఫర్ సహయోగ్ చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో మేనేజింగ్ ట్రస్టి అందె లక్ష్మణ్‌రావు, కన్వీనర్ నిర్మల్ చంద్‌లు కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపేంద్రరెడ్డి, సామాజిక అనుసంధాన కర్త శివరామక్రిష్ణ, గోల్డెన్ ఓరియెల్ అపార్ట్‌మెంట్‌లో నివసించే వరిష్ట నాగరికుల సంఘ సభ్యులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్, ఎంపిడిఓలకు రవీందర్‌రెడ్డి సత్కారం



కొత్తూర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15): కొత్తూర్ మండల నూతన తహసీల్ధార్‌గా బాధ్యతలు చేపట్టిన రవీందర్‌రెడిని, మండల పరిషత్ అభివృద్ధి అధికారిణిగా బాధ్యతలు చేపట్టిన అరుంధతిలను గురువారం కొత్తూర్ మండల ఎంపిటిసిల ఫోరమ్ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల అధికారులుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ కొత్తూర్ మండలాభివృద్ధికి, స్థానికంగా నెలకొన్న సమస్యల పరిష్కారానికి చొరవచూపాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల ఉద్యోగులు, సిబ్బ ంది ఉన్నారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు
### ముఖ్యఅతిథిగా పాల్గొన్న పట్లోళ్ల కార్తీక్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి15):గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలు గురువారం జల్ పల్లి మున్సిపాలిటీ,సబితా ఇంద్రారెడ్డి కాలనీలో ఘనంగా నిర్వహించారు.ఈ ఉత్సవానికి బిఆర్ఎస్ యువ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ. యావత్ భారతదేశం గర్వించదగ్గ ఆధ్యాత్మికవేత్త సంత్ సేవాలాల్ మహారాజ్ అని అభివర్ణించారు.సమాజానికి ఆయన చేసిన సేవలను మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ, యంజల అర్జున్, సూర్ రెడ్డి సత్తిరెడ్డి, వెంకటేష్ నాయక్, బాబు నాయక్, రవి నాయక్, సిద్దు, భాస్కర్ నాయక్, శివ నాయక్, తిమ్మారెడ్డి, సైద్ పటేల్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా షబ్బీర్ అలీ పుట్టినరోజు వేడుకలు
### పాల్గొన్న జల్ పల్లి కాంగ్రెస్ నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి15):మైనార్టీల సంక్షేమానికి కృషి చేసే నాయకుడు షబ్బీర్ అలీ అని అన్నారు జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అబ్దుల్ భారీ.ఎస్సీ ఎస్టీ మైనార్టీ వ్యవహారాల సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ పుట్టినరోజు సందర్భంగా గురువారం వారి నివాసానికి వెళ్లి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు జల్ పల్లి కాంగ్రెస్ నాయకులు.అనంతరం షబ్బీర్ అలీ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ స్కూల్ లో కేక్ కట్ చేసి విద్యార్థులకు మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ మతిన్ షరీఫ్,ముజఫర్ అలీ, సాదిక్, యూనుస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సమావేశం



మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15)ః రాబోయో ఎంపి ఎలక్షన్‌లో భాగంగా మున్సిపల్‌లోని కాంగ్రె స్ పార్టీ కార్యవర్గం అనుసరించాల్సిన వ్యూహ లను మరియు తీసుకొవాల్సిన కార్యాచరణ ప్రణాళికలను గురించి మాజీ ఎంపి టిపిసిసి క్యాంపెనింగ్ కమిటి చైర్మన్ మధుయాష్కిగౌడ్‌తో గురువారం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చెల్లా నరసింహరెడ్డితో కలిసి గాంధీభవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెరుగు జితేందర్, కార్యనిర్వహక అధ్యక్షులు కిరణ్‌కుమార్, మైనారిటి విభాగం అధ్యక్షులు షేక్ హాజీ, కౌన్సిలర్ పురుషోత్తం మరియు ఉపాధ్యక్షులు మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంపై అవగాహన కల్పించాలి

- చేతివృత్తుల వారికి రూ.3 లక్షల రుణ సదుపాయం
- జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వినయ్ కుమార్



సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వినయ్ కుమార్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15)ః సంప్రదాయ చేతి వృత్తుల వారిని, హస్తకళాకారులను అన్నివిధాలుగా ప్రోత్సహిస్తూ, వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వినయ్ కుమార్ సూచించారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. పీ.ఎం విశ్వకర్మ పథకంపై అవగాహన కల్పించేందుకు వీలుగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం ఎంఎస్ఎంఈ (మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్), జిల్లా పరిశ్రమల కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ పథకం ఉద్దేశ్యాలు, ప్రయోజనాలను అయన వివరిస్తూ, అర్హులైన విశ్వకర్మలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులు మీసేవ కేంద్రాలు లేదా గ్రామపంచాయతీ కార్యాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ కోసం ఆధార్ కార్డు, మొబైల్ నెంబర్, బ్యాంకు వివరాలతో పాటు రేషన్ కార్డు వంటి పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. కమ్మరులు, స్వర్ణకారులు, వడ్రంగులు, శిల్పులు, స్వర్ణకారులు, చెప్పులు కుట్టేవారు, బుట్టలు, చాపలు, చీపుర్లు తయారు చేసేవారు, దర్జీలు, చేపల వలలు తయారు చేసేవారు, పూలదండలు తయారు చేసేవారు, చర్మకారులు, రజకులు, ఆయుధాలు తయారు చేసేవారు, చేతి వృత్తుల హస్త కళాకారులు వంటి 18 కేటగిరీలలో పని చేస్తున్న వారు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందేందుకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఇతరులపై ఆధారపడకుండా సొంతంగా స్వయం ఉపాధి ఏర్పర్చుకోవాలనుకునే చేతివృత్తిదారులు, హస్త కళాకారులకు ఈ పథకం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న ఏ కులానికి సంబంధించిన వారైనా సరే, ఈ పథకానికి అర్హులని స్పష్టం చేశారు. పీ.ఎం విశ్వకర్మ యోజన కింద దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని ఎంపిక చేసి నైపుణ్యం మెరుగుదల కోసం 7 రోజుల నుండి 15 రోజుల వరకు శిక్షణ అందించడం జరుగుతుందని, శిక్షణ కాలంలో రోజుకు 500 రూపాయల చొప్పున స్టైఫండ్ చెల్లిస్తారని వివరించారు. విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న ధ్రువీకరణ పత్రం, గుర్తింపు కార్డు జారీ చేయబడుతుందన్నారు.

లబ్ధిదారులకు రుణ సహాయం కింద రెండు విడతలుగా మొత్తం మూడు లక్షల రూపాయలు అందించడం జరుగుతుందని, మొదటి విడత కింద లక్ష రూపాయలు, రెండవ విడత కింద రెండు లక్షల రూపాయలను అందించడం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులు రాయితీ వడ్డీ రేటు కేవలం ఐదు శాతంపై రుణ సదుపాయం పొందవచ్చని అయన సూచించారు. విశ్వకర్మలు తయారుచేసే వస్తువులకు సరైన మార్కెటింగ్ వసతి లభించేలా ఎం.ఎస్.ఎం.ఈ కృషి చేస్తుందని అన్నారు. ఇలా అనేక ప్రయోజనాలతో కూడుకుని ఉన్న పీ.ఎం విశ్వకర్మ పథకం గురించి గ్రామ గ్రామాన విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరు ప్రయోజనం పొందేలా చొరవ చూపాలని సి.ఎస్.సి కేంద్రాల ఆపరేటర్లు, గ్రామ పంచాయతీల కార్యదర్శులను కోరారు. అభ్యర్థులు రిజిస్ట్రేషన్ తేదీ నాటికి 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలన్నారు. అయితే, గత 5 ఏళ్లలో స్వయం ఉపాధి, వ్యాపార అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా రుణాలు తీసున్న వారు ఈ పథకానికి అర్హులు కాదన్నారు. ముద్ర, స్వనిధి పథకాల లబ్ధిదారులు తమ రుణాలను చెల్లించినట్లైతే ఈ విశ్వకర్మ పథకానికి అర్హులని తెలిపారు. ఈ పథకం కుటుంబంలోని ఒకరికి మాత్రమే వర్తిస్తుందని, ప్రభుత్వ సర్వీసులో ఉన్న వ్యక్తికి,కుటుంబ సభ్యులకు ఈ పథకం వర్తించదన్నారు. ఈ అవగాహన సదస్సులో ఎం.ఎస్.ఎం.ఈ అసిస్టెంట్ డైరెక్టర్ సుధీర్ కుమార్, ఎస్ బి ఐ రిజినల్ ఆఫీస్ చీఫ్ మేనేజర్ (క్రెడిట్) వికాస్ సాహూ, ఎల్ డి ఎం రాంబాబు, మెప్మా పిడి రవికుమార్, జిల్లా బీ.సీ సంక్షేమ శాఖ సహాయ అధికారి భీమ్ రాజు, సి.ఎస్.సి ఆపరేటర్లు, ఔత్సాహిక విశ్వకర్మలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్మికులకు సన్మానం



కార్మికులను సన్మానిస్తున్న తహసిల్దార్ మురళీధర్.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15)ఃఈనెల 7నుంచి 14 వరకు నిర్వహించిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన కుల్కచర్ల గ్రామ పంచాయతీ కార్మికులను గురువారం తహసిల్దార్, స్పెషల్ ఆఫీసర్ మురళీధర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాన్ని పరిశుభ్రతగా ఉంచడంలో పంచాయతీ కార్మికుల సేవలు ఎనలేనివని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆనందం, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, గ్రామస్తులు కాటన్ పల్లి మహిపాల్, గుడాల రమేష్, పంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

★ పరిగి సిఐ శ్రీనివాస్



రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న సిఐ శ్రీనివాస్.

పరిగి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15)ః రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో బాధ్యతాయుతంగా మెలగాలని పరిగి సిఐ శ్రీనివాస్ అన్నారు. గురువారం పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీట్ ఉన్న వారిని సర్కిల్ కార్యాలయానికి పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎటువంటి కేసులలో రాకూడదని, అనవసరమైన గొడవలలో వెళ్లరాదని సూచించారు. రౌడీ షీట్ వారిపై నిఘా ఉంటుందని శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయని రిమాండ్ చేస్తామని హెచ్చరించారు.

# రుద్రారంలో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులు ప్రారంభం



రుద్రారంలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ తదితరులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15): కొడంగల్ మండలంలోని రుద్రారం గ్రామ పంచాయతీలో గురువారం రూ.50 లక్షలతో సీసీ రోడ్డు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఎంపీపీ ముద్దప్పదేశ్ముఖ్, టీపీసీసీ ప్రతినిధి ఎండీ.యూసుఫ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.ఆనంద్రెడ్డి తదితరులు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పనుల్లో నాణ్యత పాటించి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ను సూచించారు. అనంతరం తహసీల్దార్, ప్రత్యేకాధికారి బి.విజయ్ కుమార్ రైతు వేదిక భవనంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ పారిశుధ్య కార్మికులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాయిలు, అంబయ్యగౌడ్, గోపాల్రెడ్డి, వెంకటయ్యగౌడ్, వెంకట్రెడ్డి, రాంరెడ్డి, ప్రకాశ్రాజ్, సంజీవ్,ఖాసీం తదితరులు పాల్గొన్నారు.



పంచాయతీ పారిశుధ్య కార్మికులను సన్మానించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

# బచ్ పన్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు



మేడిపల్లి మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 15)ః బచ్ పన్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఉప్పల్ క్యాంపస్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిదులుగా డైరెక్టర్లు శ్రీకాంత్ రెడ్డి, రూపా రెడ్డి, కౌశిక్ రెడ్డిలు హాజరై విద్యార్థుల ఆటపాటలను వీక్షించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు, పాటలు, డ్యాన్సులు నేర్పించాలని ఒక్కోక్క విద్యార్థి ఒక దానిలో ప్రావీణ్యం కలిగి ఉంటారన్నారు. ఇలాంటి వేడుకలలో వారి ప్రతిభ వెలికి వస్తుందని తెలిపారు. చిన్న పిల్లలకు డ్యాన్సులు నేర్పించడం కొంత ఇబ్బంది అయిన ఇంత చక్కగా వారు స్టేజిపై డ్యాన్సు వేస్తున్నారంటే స్కూల్ టీచర్లు, తల్లిదండ్రుల ప్రోత్సాహమేనని కొనియాడారు. నగరంలో బచ్ పన్ స్కూల్ కి ఒక ప్రత్యేకత ఉందని ఇక్కడ చదివే పిల్లలు ఇష్టంతో చదివి ఉన్నత స్థానాలలో ఉన్నారని, అది ఎప్పటికి ఇలాగే ఉంటుందని దీనింతటికి కారణం టీచర్లు బోదించే విద్యా విదానం, క్రమశిక్షనే కారణమని అన్నారు. వివిధ బాగాలలో మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూలు ప్రిన్సిపాల్,వైస్ ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు తల్లిదండ్రులు,సిబ్బంది తదితరులు హాజరయ్యారు.



# సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను పాట్య పుస్తకాల్లో ప్రచురించాలి

- గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్
- మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ విఠల్ నాయక్ వెల్లడి



జయంతి వేడుకల్లో విఠల్ నాయక్.

తాండూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15)ః

తాండూరు గిరిజనుల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజజీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో ప్రచురించాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్యవిఠల్ నాయక్ పేర్కొన్నారు. గురువారం తాండూరు పట్టణం బాలాజీ నర్సింగ్ హోమ్ సమీపంలోని సంతు సేవాలాల్ మహారాజ్ 285వ జయంతిని పురస్కరించుకొని విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా ఉత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్యవిఠల్ నాయక్ మాట్లాడుతూ సేవలాల్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని అన్నారు. రాబోయే సేవాలాల్ జయంతి వరకు పూర్తిగా ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని తెలిపారు. అదేవిధంగా సేవలాల్ మహారాజ్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని కోరారు. అదేవిధంగా ధూప దీప నైవేద్యాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సేవాలాల్ మహారాజ్ జయంతి ప్రపంచంలోనే బంజారా జాతులు ఘనంగా జరుపుకోవడం గర్వకారణం అన్నారు. రాబోయే సేవలాల్ మహారాజ్ జయంతి వరకు సేవలాల్ మహారాజ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భూకైలాస్ వ్యవస్థాపకులు వాసుపవర్ నాయక్, మూడో వార్డు కౌన్సిలర్ భీమ్ సింగ్ రాథోడ్,కో ఆప్షన్ మెంబర్ వెంకట్రాం నాయక్, బంజారా సోదరులు సేవాలాల్ మహారాజ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ సంఘసంస్కర్త, ప్రకృతి ప్రేమికుడు

● కోటపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్ ● ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



సేవాలాల్ జయంతి వేడుకల్లో బంజారా సంఘం నాయకులు, తదితరులు.

కోటపల్లి, మేజర్ న్యూస్(ఫిబ్రవరి 15)ః సేవాలాల్ మహారాజ్ సంఘసంస్కర్త, ప్రకృతి ప్రేమికుడు,ఆధ్యాత్మిక గురువు, బంజారాల సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షకుడు, జాతి ఉద్దారకుడు అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్ కొనియాడారు. సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలను పురస్కరించుకొని గురువారం కోట్ పల్లి మండల కేంద్రంలో సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... భారత దేశంలో సుమారు 10 కోట్లకు పైచిలుకు జనాభా కలిగిన లంబాడీలు, బంజారాలు, గోరి భాయ్ అని పిలవబడు తున్న ఈ గిరిజనులు ప్రపంచవ్యాప్తంగా ఏటా సేవాలాల్ జయంతిని ఘనంగా జరుపుకుంటున్నారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. సేవాలాల్ మహారాజును లంబాడీలు దేవుడిగా భావించి కొలుస్తారని, ఆయన జయంతిని పండగల జరుపు కోవడం సంతోషకరమైన దినమని అన్నారు. గిరిజనులకు దశ దిశను చూపే హైందవ ధర్మం గొప్పతనం విశిష్టతలను తెలియజేయడానికే సేవాలాల్ మహారాజ్ జన్మించాలని చరిత్రకారులు చెబుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జ్ఞానేశ్వర్, జంగం సంగయ్య, రాము నాయక్, రమేష్ నాయక్, శీను నాయక్, వినోద్ నాయక్, తమ్మాలి రాములు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతిలో పాల్గొన్న సబితారెడ్డి



సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 15): శ్రీశ్రీ సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో మాజీ మంత్రి ,ఎమ్మెల్యేపాల్గొన్నారు. గురువారం మండలంలోని ఉప్పుగడ్డ తండా గ్రామ పంచాయితీలో సంత్ సేవాలాల్ మహేరాజ్, జగదాంగ దేవాలయలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గుడి నిర్మాన పనులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్యాక్రమంలో గిరిజన నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 2.40 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసిని అందజేసిన స్పీకర్‌గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15)ః వికారాబాద్ పట్టణంలోని రాజు నగర్ కాలానికి చెందిన రేణుక దేవి గత కొంతకాలంగా నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతుంది. వారి ఆర్థిక పరిస్థితులు బాగోలేనందున వారు సిఎంఆర్ఎఫ్ క్రింద ఎల్ఓసికి దరఖాస్తు చేసుకోగా తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి వికారాబాద్ నియోజకవర్గం శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ చొరవ తీసుకొని వారికి రూ. 2,40,000 ఎల్ఓసిని మంజూరు చేయించారు. ఆ పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆర్థికంగా తమను ఆదుకున్నందుకు కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్త పరుస్తూ స్పీకర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## మందోని మైసమ్మ ఆలయం చోరీ కేసును ఛేదించిన పోలీసులు

● ముగ్గురి అరెస్టు - చోరీ సొత్తు స్వాధీనం
● పట్టుబడ్డవారిలో ఒకరు హత్య కేసులో నిందితుడు
: వివరాలు వెల్లడించిన కొత్తూరు సీఐ నర్సింహ్మారావు



దొంగతనం కేసు వివరాలు తెలుపుతున్న సిఐ నర్సింహ్మారావు

కొత్తూర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15): కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని భవానినగర్ కాలనీలోని మాందోని మైసమ్మ ఆలయంలో ఇటీవల చోటుచేసుకున్న చోరీ కేసును కొత్తూరు పోలీసులు ఛేదించారు. చోరీకి పాల్పడిన ముగ్గురు నిందితులను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. కొత్తూరు సిఐ నర్సింహ్మారావు తెలిపిన వివరాల మేరకు కొత్తూరు పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ముగ్గురు నిందితులైన అమర్‌నాథ్ రాహుల్‌సింగ్, సన్నీ, ముప్పుల మహేందర్‌లు స్థానిక 44వ జాతీయరహదారిపై ఉన్న ఎంఆర్ఎఫ్ షోరూమ్ వెనకాల నిర్మానుశ్య ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా వారిని అధుపులోకితీసుకొని విచారించడంతో మాందోని మైసమ్మ అమ్మవారి ఆభరణాలు, నగదును అపహరించినట్లు వారు ఒప్పుకున్నారని సి.ఐ తెలిపారు. పట్టుబడ్డ దొంగల నుండి దొంగిలించిన ఆభరణాలను రికవరీ చేశామని, పట్టుబడ్డ దొంగల్లో ఒకరు హత్యకేసులో నిందితుడని సి.ఐ నర్సింహ్మారావు వెల్లడించారు.ఈ సమావేశంలో ఎస్.ఐ జి.శ్రీనివాస్, ఏ.ఎస్.ఐ షేక్ అబ్దుల్లా, కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

# గిరిజన బిడ్డలకు రిజర్వేషన్లు ఘనత కాంగ్రెస్ పార్టీదే

● కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కె.ఎల్.ఆర్ ● గిరిజన బిడ్డలతో కలిసిన అడుగులేసిన కె ఎల్ ఆర్, టీ.కేఆర్



ర్యాలీలో పాల్గొన్న కేఎల్ఆర్, టీకేఆర్

కందుకూరు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15): గిరిజనులకు అండగా నిలబడి రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలతో పాటు ఉచిత విద్యా వైద్యం అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.కందుకూరు మండల కేంద్రంలో 285వ సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని కేఎల్ఆర్ మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి గిరిజనులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతిలో పాల్గొని... ఆలయ నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... గిరిజన సంక్షేమానికి నాడు - నేడు పాటు పడింది కాంగ్రెస్ పార్టీనే అన్నారు. సంచారం చేస్తున్న అడవిబిడ్డలకు పోడు భూములు ఇచ్చి వ్యవసాయం వైపు మళ్లిపిందే నాటి ఇందిరమ్మ అని గుర్తు చేశారు. తండాల ఏర్పాటు, విద్య - వైద్యం కల్పించి గిరిజన జాతిలో అవగాహన కల్పించిన ఆరాధ్యదైవం సేవాలాల్ కు హైదరాబాద్ నడిబొడ్డున విగ్రహం ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందన్నారు. ఆయన స్ఫూర్తిగా ప్రతిఒక్కరూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు జిల్లా మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, సభావత్ కృష్ణా నాయక్, అందుగుల సత్యనారాయణ, సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రఘురాం రాథోడ్ నాయక్ ,బాలు నాయక్, కృష్ణ నాయక్, నాయకులు, కార్యకర్తలు, గిరిజన సంఘాలు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లాలో 6గురు ఎస్ఐల బదిలీ

● ఉత్తర్వులు జారీ చేసిన ఎస్పీ కోటిరెడ్డి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి15):వికారాబాద్ జిల్లాలో 6గురు ఎస్ఐలను బదిలీ చేస్తూ గురువారం జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.జిల్లాలోని కుల్కచర్ల ఎస్ఐగా పనిచేస్తున్న ఆర్.శ్రీశైలంను బంటారం ఎస్ఐగా,బంటారం ఎస్ఐగా పనిచేస్తున్న ఆనంద్ కుమార్‌ను దోమ ఎస్ఐగా,దోమ ఎస్ఐగా పనిచేస్తున్న ఎ.ర వి గౌడ్‌ను వికారాబాద్ వీఆర్‌కు బదిలి చేశారు.వికారాబాద్ టౌన్ పిఎస్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న డి.అన్వేష్ కుమార్‌ను కుల్కచర్ల ఎస్ఐగా బదిలీ చేశారు.వికారాబాద్ వీఆర్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న కాశీనాథ్‌ను తాండూరు ఎస్ఐగా,వికారాబాద్ వీఆర్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న జి.వి.సత్యనారాయణను వికారాబాద్ టౌన్ పిఎస్ ఎస్ఐగా బదిలీ చేశారు.

## కుల్కచర్ల నూతన ఎస్ఐగా అన్వేష్ కుమార్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15)ః కుల్కచర్ల మండలం నూతన ఎస్ఐ గా అన్వేష్ కుమార్ నియమితులైనట్లు జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న శ్రీశైలం బంట్వారం మండలంకు బదిలీపై వెళ్లగా వికారాబాద్ లో విధులు నిర్వహిస్తున్న అన్వేష్ కుమార్ కుల్కచర్లకు నియమితులయ్యారు.

## జడ్పీ చైర్‌పర్సన్ పి.సునీతారెడ్డిని కలిసిన జడ్పీ సీఈఓ, డిప్యూటీ సీఈఓ

● వేసవిలో గ్రామాల్లో తాగు నీటి ఇబ్బంది లేకుండా చూడాలిన అధికారులను ఆదేశించిన సునీతారెడ్డి



జడ్పీ చైర్‌పర్సన్ సునీతా రెడ్డికి బోకే అంద జేస్తున్న సీఈఓ సుధీర్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి15)ఃవికారాబాద్ జడ్పి కొత్త సీఈఓ సుధీర్, డిప్యూటీ సీఈఓ వసంత గురువారం హైదరాబాద్ లోని సునితరెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించారు. ఈ సందర్భంగా అధికారులతో జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి జిల్లాలోని పలు సమస్యలపై చర్చించారు. ప్రత్యేకించి జడ్పి పనుల విషయంలో పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. వేసవి వస్తునందున జిల్లాలో ఎక్కడ తాగునీటి ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. గ్రామ పంచాయతీలల్లో ప్రత్యేక అధికారుల పాలన ఉన్నందున ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి దిశానిర్ధేశం చేయాలని సూచించారు.

జడ్పీ చైర్ పర్సన్ సునీతా రెడ్డికి బోకే అంద జేస్తున్న డిప్యూటీ సీఈఓ వసంత.



# ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు



సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్ తదితరులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15): గిరిజనుల ఆరాధ్య గురువు శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలను గిరిజనులు ఘనంగా జరుపుకున్నారు. గురువారం జయంతి సందర్భంగా కొడంగల్, బొంరాస్‌పేట్, దౌల్తాబాద్, దుద్యాల మండల కేంద్రాల్లో గిరిజనులు ర్యాలీలు నిర్వహించి సేవాలాల్ మహారాజ్ చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి గిరిజన సోదరులు, మహిళలు, యువకులు ర్యాలీగా ఆటాపాటలు నిర్వహించారు.

చౌరస్తాలో సంత్ సేవాలాల్ మహారాజ్ భారీ చిత్రపటాన్ని, పూలదండలతో క్రేన్ సహాయంతో ఆవిష్కరించారు. అనంతరం అక్కడి నుంచి కొడంగల్ పట్టణ శివారులోని సిద్దనొంపు సమీపంలో గల బంజార భవన్‌లో సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో పయనించాలని పేర్కొన్నారు. హైందవ ధర్మాన్ని కాపాడటంతో పాటు, గిరిజనుల ఔన్యత్యాన్ని, అభివృద్ధిని పెంపొందిం చేందుకు సేవాలాల్ మహారాజ్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, టీపీసీసీ ప్రతినిధి ఎండీ.యూసుఫ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తార్యానాయక్, మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్, వివిధ పార్టీల నాయకులు రాజునాయక్, పాండునాయక్, గోవింద్‌నాయక్, శంకర్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

### మహాత్మా జ్యోతిబా పూలే గురుకులలో

## సేవాలాల్ జయంతి ఉత్సవాలు



సేవాలాల్ జయంతిలో ఉపాధ్యాయులు, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు సూర్యనాయక్

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15): కొడంగల్ పట్టణ శివారులోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో సేవాలాల్ మహారాజ్ జయంతిని జరుపుకున్నారు. గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా గురువారం లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు సూర్యనాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శంకర్‌బాబు, ఉపాధ్యాయులు లక్ష్మణ్, శేఖర్, రత్నం, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు ప్రారంభించిన మాజీ సర్పంచ్ సంధ్య భాస్కర్ రెడ్డి

★ సైబెజ్ ఆశ కంపెనీ మేనేజర్ సిఎస్ఆర్ ప్రశాంత్



సీసీరోడ్డునుప్రారంభిస్తున్న దృశ్యం.

పూడూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15)ః గ్రామ అభివృద్ధి తమ లక్ష్యం అని మాజీ సర్పంచ్ సంధ్య భాస్కర్ రెడ్డి సైబెజ్ ఆశ కంపెనీ మేనేజర్ సిఎస్ఆర్ ప్రశాంత్ పేర్కొన్నారు. మండల పరిధిలోని సోమనుగుర్తి గ్రామాన్ని సైబెజ్ ఆశ కంపెనీ దత్తత తీసుకున్న సంగతి తెలిసిందే ఎంపిటిసి సిరిదేవికా శివారెడ్డి ఆ కంపెనీ ఎగ్జిక్యూటివ్ అనపురపు సురేష్ తో కలిసి సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దత్త గ్రామంలో మౌలిక వసతుల కల్పన దృష్ట్యా 9.60 లక్షలతో 240 మీటర్ల సిసి రోడ్డు వేసినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయం నుండి హైస్కూల్ వరకు సిసి రోడ్డు వేసినట్లు తెలిపారు. మండలంలోనే సోమనుగుర్తి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు గ్రామ అభివృద్ధికి అందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్ రెడ్డి, సీతారామరెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి యాదయ్య బుచ్చన్న మజీద్ నందు అశోక్ పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీకి వడ్ల నందు గుడ్ బై



వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15)ః బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు వడ్ల నందు ఆ పార్టీకి గుడ్ బై చెప్పనున్నారు. వికారాబాద్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ సునీత మహేందర్ రెడ్డి తో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. గత కొంత కాలం నుండి బీఆర్ఎస్ పార్టీలో సముచిత స్థానం లభించకపోవడంతో పార్టీని వీడుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. నేడు జెడ్పి చైర్‌పర్సన్ సునితా రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారు.

## కాళ్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో అక్షర అభ్యాసం



అక్షరాభ్యాసం చేయిస్తున్న మాజీ సర్పంచ్ జంగయ్య.

పరిగి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15)ః వసంత పంచమి పురస్కరించుకుని గురువారం పరిగి మండల పరిధిలోని కాళ్లపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం అక్షరాభ్యసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ మాజీ సర్పంచ్ జంగయ్య పాల్గొన్నారు.

## ఎదుగుదల చూసి ఓర్వలేక దాడులు

### బీజేపీ దోమ మండల అధ్యక్షుడు శేరి రాంరెడ్డి



దోమ, మేజర్‌న్యూసి (ఫిబ్రవరి 15)ః ఎదుగుదల చూసి ఓర్వలేకనే మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిపై దాడులు చేయాలని చూస్తున్నారని బీజేపీ దోమ మండల అధ్యక్షుడు శేరి.రాంరెడ్డి అన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అనుచరు బుధవారం రోజు మిర్జాగూడ దగ్గర విచక్షణ కోల్పోయి కొండ వాహనంపై దాడి చేయడం సిగ్గు చేటు అన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదన్నారు. ఇందుకు తగిన ప్రతి మూల్యం త్వరలోనే చెల్లించుకోవడం తప్పదన్నారు. బీజేపీ అందరి మేలు కోరే పార్టీ అని అలాంటి పార్టీ నాయకుల జోలికి వస్తే ప్రజలే తగిన విధంగా గుణపాఠం చెబుతారన్నారు.

## సినీ హీరో విజయ భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15)ః దోమ మండలంపరిధిలో ని ఐనాపూర్ గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున దోమ గ్రామానికి చెందిన్న హీరో అయినటువంటి విజయ్ భాస్కర్ రెడ్డి బుధవారం రాత్రి పుట్టినరోజు సందర్భంగా భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో భాస్కర్ గౌడ్ ఇంటిదగ్గర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తరలివచ్చి కేక్ కట్ చేసి ఘనంగా శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ ఆశన్న గౌడ్, రవి గౌడ్, గార్లపల్లి శీను,సాయిలుగ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజుల పాటు రైతులకు అగ్రిటెక్ దక్షిణాది సదస్సు

● జిల్లా వ్యవసాయ శాఖ ఇన్చార్జ్ అధికారిని రమాదేవి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15)ః భారతీయ పరిశ్రమల సమాఖ్య (సిఐఐ) ఆధ్వర్యంలో తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఈ నెల 16 నుండి 18 వరకు రైతులకు అగ్రిటెక్ దక్షిణాది సదస్సు నిర్వహించడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ శాఖ ఇన్చార్జ్ అధికారిని రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిదులుగా గౌరవ ముఖ్యమంత్రివర్యులు, వ్యవసాయ మంత్రివర్యులు హాజరు కానున్నారని తెలిపారు. వ్యవసాయ అభివృద్ధి, భవిష్యత్తు కార్యాచరణ, రైతుల ఆదాయం రెట్టింపు, వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు తదితర అంశాలపై ఈ సదస్సులో చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వివిద రకాల వ్యవసాయ ఉత్పత్తులను, యంత్రాలను ప్రదర్శించానన్నట్లు తెలియజేశారు. రైతులందరికి ఉచిత ప్రవేశం ఉన్నందున ఈ సదస్సులో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనవలసినదిగా ఆమె కోరడమైనది.

## నూతన గృహప్రవేశం కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి



యాలాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15)ః మండల పరిధిలోని గురువారం తాండూరు పట్టణంలో గోరేపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రవి గౌడ్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రవి గౌడ్ దంపతులు – కుటుంబ సభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాలాల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి,యాలాల పిఎసిఎస్ వైస్ వడ్డే రాములు, రాఘవపూర్ మాజీ సర్పంచ్ వెంకటయ్య, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శమూర్తి సేవాలాల్ మహరాజ్

● మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

ధారూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15)ః
గిరిజనుల అభ్యున్నతికి కృషి చేసిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆదర్శమూర్తి అని మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. గురువారం మండల పరిధిలోని మైలారం గ్రామంలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలో మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, మండల నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారా జాతికోసం, గిరిజనుల సంస్కృతి సంప్రదాయాల కోసం సేవాలాల్ మహారాజ్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. గిరిజనులంతా ఐక్యమత్యంగా ఉంటూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ సంతోష్ కుమార్, పిఎసిఎస్ చైర్మెన్ సత్యనారాయణ రెడ్డి,మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ముత్యం రెడ్డి,వెంకటయ్య,బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కావలి అంజయ్య, మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తలకొండపల్లి ఎక్స్ రోడ్డులో సేవాలాల్ మహరాజ్ 285వ జయంతి వేడుకలు





తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (పిబ్రవరి 15) : బంజారాల ఆరాధ్య దైవ గురువు శ్రీశ్రీశ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహరాజ్ చూపిన మార్గంలో నడవాలని మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు గోపాల్ నాయక్, సింగల్ విండో డైరెక్టర్ దేవుల నాయక్, నాయకులు కొర్ర కృష్ణ, డాక్టర్ రవి, రమేష్, పాండు, బాలు నాయక్, కృష్ణలు అన్నారు. తలకొండపల్లి మండల ఎక్స్ రోడ్‌తో పాటు తలకొండపల్లి మండల కేంద్రంలో అన్ని గ్రామాలలో గురువారం సేవాలాల్ మహరాజ్ 285వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంతకు ముందుగా సేవాలాల్ మహరాజ్‌కి నైవేద్యంతో బొగ్ బండార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం సంత్ సద్గురు సేవాలాల్ మహరాజ్ చూపించిన మార్గం ఆదర్శనీయమన్నారు. సేవాలాల్ మహరాజ్ తన బోధనల వల్ల బంజారా జాతిపురోగమించడానికి కృషి ఎంతో చేశారని, వారి అభివృద్ధికి, తాండల నిర్మాణానికి, సేవాలాల్ తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడని, ఆయన సేవలను కొనియాడారు. అలాంటి సేవాలాల్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. ఆయన బోధనలను అందరూ ఆచరించాలని సూచించారు. అదేవిధంగా గడ్డమీది తండా గ్రామ పంచాయతి పరిధిలోని అర్లకుంట తండాలోమాజీ సర్పంచ్ ఈశ్వర్‌నాయక్ ఆద్వర్యంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు, భోగ్ బండార్ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ జాంప్లానాయక్, డాక్టర్ భీంలాల్, కార్యదర్శి తిరుపతి, గ్రామ నాయకులు భీంలాల్, కిషన్, పాండు, జంప్ల, దశరథ్, దశరథ్, గాంగ్య, బిక్కు, శ్రీరామ్, ఎన్ హేమ్‌లాల్, మహిళలు, యువకులు, తదితరులు పాల్గోన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుశాఖ నిక్కచ్చిగా వ్యవహరించాలి

## – మాడ్గుల నూతన సి.ఐకి సత్కర కార్యక్రమంలో కాంగ్రెస్ నేత సూధిని కొండల్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15): మాడ్గుల మండల పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన ఎస్. విష్ణువర్ధన్‌రెడ్డిని కాంగ్రెస్ నేత సూధిని కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘన సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాజా మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం నేత వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులతో కలిసి సి.ఐ విష్ణువర్ధన్‌రెడ్డిని శాలువాలతో సత్కరించారు. అనంతరం కొండల్‌రెడ్డి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల అధుపులో పోలీసుశాఖ ఎలాంటి అలసత్వానికి తావులేకుండ నిక్కచ్చిగా వ్యవహరించాలని కోరారు. ప్రజలకు శాంతియుత జీవనం అందించేందుకు పోలీసుశాఖ చేపట్టే చర్యలకు తమవంతు సంపూర్ణ సహకారం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బావండ్లపల్లి నర్సింహ్మా, అన్నెపాక కిరణ్, కోనాపురం రాజు, నూనె పర్వతాలు, అన్నెపాక శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం సేవలు ఆచరణీయం



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ ఫిబ్రవరి 15 : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ప్రజా నాయకుడు కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 102వ జయంతి వేడుకలను అబ్దుల్లాపూర్‌మెట్ మండల సిపిఐ ఆధ్వర్యంలో గురువారం మెట్ కూడలీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ గీత పనివారల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మగాని ప్రభాకర్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందోజు రవీంద్రచారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి ముఖ్య అతిదిగా హాజరై ధర్మభిక్షం విగ్రహానికి పూల మాల వేసి ఘంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విభిన్న నాయకత్వ లక్షణాలు, పోరాట పటిమ కలిగిన అరుదైన నాయకుడు ధర్మభిక్షం అన్నారు. వందేమాతరం పిలుపుతో దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో, ఆంధ్ర మహాసభ సంస్థలో సభ్యుడిగా తెలంగాణ రైతాంగ పోరాట యోధుడుగా నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ మట్టి మనుషులను ఏకంగా చేసిన గొప్ప నాయకుడు ధర్మభికం అని కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రంలో వృత్తి సంఘాలను ఏర్పాటు చేసి ఉద్యమించిన మహానాయకుడు ధర్మభిక్షం అన్నారు. శాసన సభ్యుడుగా, పార్లమెంటేరియన్‌గా ప్రజా సంక్షేమానికి పాటుపడి రాచకొండ ప్రాంతంలో భూ పోరాటాలు నిర్వహించి వేలాది మంది పేదలకు భూమిని పంచిన నిజమైన నిస్వార్థ కమ్యూనిస్టు తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన ఆదర్శప్రాయుడు ధర్మభిక్షం అన్నారు. ఆయన చేసిన సేవలు నేటీ కమ్యూనిస్టులకే కాకుండా ప్రజా ప్రనిధులకు సైతం ఆచరణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్, ఏఐటీసీ జిల్లా ఉపాధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరిసింగ్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ తొర్రూనూరి ప్రవీణ్ గౌడ్, నాయకులు దిగోజు వేణుగోపాల్, కేతరాజు నరసింహ, పొన్నాల యదగిరి, దాసరి ప్రసాద్, వట్టి నవనీత, నారాయణ రెడ్డి, దాదిమల్ల నారాయణ, వెంకన్న, పుల్లయ్య, చందన, నాగవల్లి, నిరంజన్, పగడాల మహేందర్,దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీడీవో శైలజకు సన్మానం





మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 15): మహేశ్వరం మండల నూతన ఎంపీడీవోగా పదవి బాధ్యతలు స్వీకరించిన శైలజను గురువారం ఎంపిడీవో కార్యాలయంలో ఎంపీపీ సునితాఆంధ్యనాయక్ సన్మానించారు.

★ ఎంపీడీవో శైలజను మహేశ్వరం ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్, ఎంపీవో రవీందర్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ గ్రామంలో చేపట్టిన పలుఅభివృద్ధి పనులను పరిశీలించిన ప్రత్యేక అధికారి తహసిల్దార్ కెవి రంగారెడ్డి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (పిబ్రవరి 15) : మండల పరిదిలోని రాంపూర్ గ్రామంలో చేపట్టిన పలుఅభివృది కార్యక్రమాలను ప్రత్యేక అధికారి తహసిల్దార్ కెవి రంగారెడ్డి గురువారం పరిశీలించారు. కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి తన నిధుల నుండి మంజూర్ చేసిన నిధులతో గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను గ్రామ నాయకులు, మాజీ ప్రజా ప్రతి నిధులతో కలిసి తహసిల్దార్ రంగారెడ్డి పరిశీలించారు. అదేవిధంగా గ్రామంలోని రెడ్డి కాలనీలో చేపట్టిన అండర్ డ్రైనేజ్ పంనులను, అదేవిధంగా ముదిరాజ్ సంఘం భవన నిర్మాణ పనులను పరిశీలించడం జరిగింది. అనంతరం గ్రామ ప్రత్యేక అధికారి రంగారెడ్డిని మాజీ సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మోహన్‌రెడ్డి రెడ్డి, మాజీ ఎంపిటిసి వెంకటయ్య సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి వెంకటయ్య, జంగారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ నరలక్ష్మి రాజేందర్ రెడ్డి, గ్రామ సెక్రెటరీ రమేష్ నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహ, గ్రామ పెద్దలు చిన్నా హరి మోహన్ రెడ్డి, కాకి కృష్ణ, శ్రావణ్ కుమార్ రెడ్డి, జంగయ్య, లక్ష్మి, నారాయణ రెడ్డి, యువజన నాయకులు సంపంగి వెంకటేష్, శివ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

## మున్సిపల్ కమిషనర్ వసంతకు ఘనంగా వీడ్కోలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి15):జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తూ, ఆమనగల్ కు బదిలీ అయిన కమిషనర్ ఎన్ వసంతకు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది గురువారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయా అధికారులు, సిబ్బంది ఆమెను ఘనంగా సత్కరించారు. 16 నెలలుగా జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహించి మున్సిపల్ పరిధిలో అనేక అభివృద్ధి పనులు చేసి తనదైన శైలిలో ప్రజల మన్ననలు పొందారు. నిజాయితీగా పనిచేసి ఉత్తమ ఉద్యోగిగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని పొందారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డి ఈ వెంకన్న, అధికారులు శ్రీనివాస్,రతన్ నవీన్, చందు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్నోజిగూడలో ఘనంగా స్వరఝురి

### - పాల్గొన్న ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్



అన్నోజిగూడలోని రాష్ట్రీయ విద్యా విహార్ కేంద్రంలో జరిగిన స్వరఝురి కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ తదితరులు.

ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి 15) : భారతీయ సాంస్కృతిక పునరుజ్జీవనానికి కళలు ఎంతో దోహదం చేస్తున్నాయని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) సరసంఘ్ చాలక్ మోహన్ భాగవత్ అన్నారు. మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ లోని రాష్ట్రీయ విద్యా కేంద్రంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వరఝురి ప్రదర్శన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు స్వరఝురి ప్రదర్శనలో భారతీయ సంగీత మూలమైన వాటిని తీసుకు రావాలని కోరారు. సంగీతంలో భారతీయ కరణను పెంపొందించాలని చెప్పారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం పూర్తిగా భారతీయ రాగాల తోనే సంగీత రచన చేసిందని చెప్పారు. పాల్గొన్న కళాకారులను, నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందిం చారు. విశేషంగా తరలి వచ్చిన సంగీత అభిమానులతో స్వరఝురి కార్యక్రమం సుమనోహరంగా జరిగింది. వివిద రకాల వాయిద్యాలు, లయబద్దంగా వాయించిన కళాకారులు తమ ప్రదర్శన ద్వారా శ్రోతలను అబ్బుర పరిచారు. ఎంపిక చేయబడ్డ 81 మంది ఘోష్ వాదకుల స్వరఝురి వీనుల విందును పంచింది. శంఖ, వేణు, శృంగ, ఆనక్, పణవ, ఝుల్లరి, త్రిభుజీ వాయిద్యాలతో భారతీయ



రాగాల ఆధారంగా రూపొందించిన రచనలతో కూడిన వాయిద్య వాదన అందరిని ఆనంద పరిచింది. అలాగే శివలింగం, త్రిశూలం వ్యూహం, రామ్ మందిరం, కోదండం, భారత నౌకాదళం నూతన చిహ్నం, శివాజీ కాలంలోని అష్టభుజ, యుద్ధ నౌక తేజస్, విక్రమ్ ల్యాండర్, రోవర్, వ్యూహలతో పాటు సంఘ్ కవాతు ప్రదర్శనగా నిర్వహించారు. ప్రత్యేకంగా పెద్దపులి పాట, లింగాస్టకం, రామ్ సియారామ్, సైడ్ డ్రమ్ ప్రజంటేషన్ అబ్బుపర్చాయి. ఈ సందర్భంగా మోహన్ భాగవత్ తో ప్రముఖ సంగీత దర్శకులు ఎం ఎం కీరవాణి, ఏ ఎం రత్నం, ఎల్లా వెంకటేశ్వర్ రావు, ఆర్ పీ పట్నాయక్, కొమందూరి రామాచారి, కే ఎం రాధాకృష్ణ, ఎం ఎం శ్రీలేఖ, సంగీత విద్వాంసులు ప్రేమ రామ్మూర్తి, వేణు గాన విద్వాంసులు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఎల్లా బాల మురళి, వనజా ఉదయ్, డా. జయప్రదా రామమూర్తి, రమా ప్రభ లతో పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య క్షేత్ర సంఘ్ ఛాలక్ నాగరాజు, తెలంగాణ ప్రాంత సంఘ్ ఛాలక్ సుందర్ రెడ్డి, భాగ్యనగర్ సంభాగ్ సంఘ్ చాలక్ కృష్ణ ప్రసాద్, స్థానిక బీజేపీ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## చంద్ర్యనాయక్‌తాండాలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15)ః దోమ మండల పరిధిలోని బుద్లాపుర్ గ్రామంలోని చంద్ర్య నాయక్ తాండాలో శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా శ్రీ శ్రీ కిషన్ మహారాజ్ శివ భక్తులు హిరామాన్, రాజేందర్, తుల్చ,రాజు,రమేష్,శ్రీనివాస్, సంతోష్, లోకేష్, జంగయ్య, శివ, హార్య, భోజ్జా, మున్న, విష్ణు, రోహిత్, తాండా వాసులు శంకర్ నాయక్ తదితరులు కలిసి భోగ్ బండార్ కార్యక్రమాన్ని నిర్వహించి పూజలు చేశారు. శ్రీ శ్రీ కిషన్ మహారాజ్ ఆధ్వర్యంలో శివ భక్తులు హిరామాన్ , రాజేందర్, తుల్చ,రాజు,రమేష్,శ్రీనివాస్, సంతోష్,లోకేష్,జంగయ్య,శివ, హార్య, భోజ్జా,మున్న,విష్ణు,రోహిత్, తాండా వాసులు శంకర్ నాయక్ తదితరులు కలిసి భోగ్ బండార్ కార్యక్రమాన్ని నిర్వహించి పూజలుచేశారు.

### గ్రామ అభివృద్ధిలో మాజీ సర్పంచ్

## గడుసు బాలయ్య సేవలు ఎనలేనివి...

- ఎంపీపీ సత్యహరిచంద్ర, డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, బ్లాక్ బి అధ్యక్షుడు భరత్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు బివిస్ ఆంజనేయులు
- కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘన సన్మానం



మాజీ సర్పంచ్ బాలయ్యని సన్మానిస్తున్న నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15)ః గ్రామ అభివృద్ధిలో మాజీ సర్పంచ్ గడుసు బాలయ్య చేసిన సేవలు ఎనలేనివని ఎంపీపీ సత్యహరిచంద్ర, డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, బ్లాక్ బి అధ్యక్షుడు భరత్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు బివిస్ ఆంజనేయులు అన్నారు. కుల్కచర్ల మండలం పరిధిలోని సాల్వీడు గ్రామ మాజీ సర్పంచ్ బాలయ్య పదవి కాలం ముగియడంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధి కోసం పాటుపడిన నాయకులు గ్రామస్తుల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి కరీం, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, పంచాయతీ కార్యదర్శి రాజు, మాజీ సర్పంచ్ వెంకటయ్య గౌడ్, స్థానిక నాయకులు హనుమంతు,లక్ష్మయ్య, లాలు, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

# మాతా శిశు మరణాల నివారణకు చర్యలు

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.రఘు నాథ స్వామి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఫిబ్రవరి,15):జిల్లాలో మాతా శిశు మరణాలు నమోదు కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.రఘు నాథ స్వామి సూచించారు.గురువారం రోజుజిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రఘు నాథ స్వామి,డా. ఎన్. నారాయణరావు, డా. ఆనంద్, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలసి షామీర్ పేటలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ఓ డా.రఘు నాథ స్వామి మాట్లాడుతూ... ప్రధానంగా క్షేత్రస్థాయి సిబ్బంది అంకితభావంతో పనిచేయాలన్నారు. గర్భిణులకు పోషకాహారం, వ్యాధి నిరోధక టీకాలు, రక్తహీనత నివారణకు అవసరమైన మందులు సకాలంలో అందజేయాలన్నారు. ప్రసవం అనంతరం ఏఎన్ఎం, ఆశ, అంగన్‌వాడీలు, సంబంధిత వైద్య సిబ్బంది విధిగా బాలింతల ఇళ్లను సందర్శించి శిశువులకు ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తినా వెంటనే వైద్యశాలకు తరలించాలన్నారు. ప్రతి గర్భిణికి విధిగా ఆయుష్మాన్ భారత్ ఐడీ క్రియేట్ చేయాలన్నారు. హైరిస్కు ఉన్న గర్భిణులను గుర్తించి పూర్తిస్థాయి చర్యలు చేపట్టాలన్నారు. అర్హులందరికీ 'జననీ సురక్ష యోజన' పథకం ద్వారా అందాల్సిన లబ్ధిని త్వరితగతిన అందించాలన్నారు. ఇక సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో కీసర మరియు మల్కాజిగిరి డివిజన్లు డా. సరస్వతి, డిఐవో డా.సంధ్య, పీవో ఎంటీఈపిడా. గీతా ప్రసాద్, పీఓ ఎంసీహెచ్ డా. పద్మావతి,పీవో టిడి మినీ హబ్‌లు (జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్లు), పిహెచ్సి/యూ పీహెచ్సి జవహర్ నగర్, కీసర, ఉప్పల్, దుండిగల్ మరియు జగద్గిరిగుట్టల వైద్యాధికారులు పాల్గొన్నారు.



# 4 కొత్త లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

### దేశవ్యాప్త సమ్మె..గ్రామీణ భారత్ బంద్ విజయవంతంకు ఐ.ఎఫ్.టి యు పిలుపు

కీసర,మేజర్ న్యూస్:కార్మికుల బ్రతుకులను ఆగం చేసేలా ఉన్న ఆ 4 కొత్తలేబర్ కోడ్స్ ను కేంద్ర, రాష్ట్ర సర్కార్లు వెంటనే ఉపసంహరించుకోవాలని ఐ.ఎఫ్.టి.యు డిమాండ్ చేస్తుంది. గురువారం నాగారం మున్సిపల్ పరిధిలోని రాంపల్లిలో మున్సిపల్ కార్మికులతో ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.శివబాబు అద్వర్యంలో దేశ వ్యాప్త సమ్మె...గ్రామీణ భారత్ బంద్ విజయవంతంకై ఆయన పిలుపునిచ్చారు. కార్మికుల బ్రతుకుల్లో వెలుగులు నింపాల్సిన ప్రభుత్వాలు వారి జీవితాలను ఛిద్రం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సర్కార్లు వెంటనే ప్రమాదకరమైన ఆ 4కొత్త లేబర్ కోడ్స్ ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, 8గం. పనిదినం అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇచ్చేవరకు ఐ.ఎఫ్.టి.యు కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు నాయకులు ఏ. వీరస్వామి, జి.స్వామి, జి.కుమార్,



సమ్మెకు పిలునిస్తున్న ఐ.ఎఫ్.టి.యు నాయకులు

ఎం.పోచయ్య, ఎన్. బసవయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎంపీని కలిసిన బంటారం బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్



బంట్వారం, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15)ః చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డిని హైదరాబాద్‌లోని తన నివాసంలో బంట్వరం మండల ప్రధాన కార్యదర్శి అల్లాపురం శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. సల్బత్తాపూర్, మద్వాపూర్ గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరగా ఎంపీ రంజిత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని తెలిపారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ... ఎంపీ రంజిత్ రెడ్డి మంచి మనసున్న ప్రజా నాయకుడు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మంచి మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు తాండ్ర ప్రవీణ్, అశోక్, ఫెరోజ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఒత్తిడిని జయిస్తేనే విజయం సాధ్యం : జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు

**- డీడీఎల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రేరణ అవగాహన సదస్సు - ప్రభుత్వ పాఠశాలల నుంచి హాజరైన 1200 మంది విద్యార్థులు**






అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ ఫిబ్రవరి : పరీక్షల సమయంలో విద్యార్థులు ఆందోళనకు గురికాకుండా మానసిక ఒత్తిడిని జయిస్తేనే విజయం సాధిస్తారని జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు అన్నారు. డీడీఎల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రేరణ 2024 అవగాహన సదస్సు కార్యక్రమాన్ని పెద్దఅంబర్‌పేట కేంద్రంలోని ఒక ఫంక్షన్‌హాల్‌లో గురువారం నిర్వహించారు. మండల పరిధిలోని 20 ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతికి చెందిన సుమారు 1200 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు, ఇంఫాక్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ గంప నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదువుతూ సాధన చేయాలన్నారు. ముఖ్యంగా పరీక్షల సమయంలో గందరగోళానికి గురి కాకుండా మానసిక ధైర్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థులు పరీక్షలంటే బయపడిపోయి కంగారు పడుతే నిరుత్సాహం వెంటాడుతుందన్నారు. విద్యార్థుల అభ్యాసనలో మరిన్ని మెలుకువలు తెలిపేందుకే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. విద్యార్థుల్లో నమ్మకాన్ని పెంపొందించేందుకు ప్రేరణ ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. ఆత్మవిశ్వాసంతో సాధన చేస్తే తప్పకుండా ఉత్తమ ఫలితాలు సాధిస్తారన్నారు. నిష్ణాతులైన ఉపాధ్యాయుల చేత విద్యార్థులకు ఉన్న పలు అనుమానాలను నివృత్తి చేయడం జరుగుతుందన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రేరణలో సూచించిన పలు అంశాలను పాటిస్తే విజయం మీ బానిస అవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం ఎంతగా కష్టపడుతారో గుర్తుపెట్టుకొని వారి ఆశయాల సాధనకు కోసం విద్యార్థులు కృషి చేయాలని హిత బోధ చేయగా పలువురు విద్యార్థులు భావోద్వేగానికి లోనై కంటతడి పెట్టారు. అనతరం ఈ అవగాహన సదస్సుకు హాజరైన ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు మోడల్ ప్రశ్నావళి పుస్తకాల(టీచర్స్ హ్యాండ్ బుక్) ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు హీర్యానాయక్, వెంకట్ రెడ్డి, కవాడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దశరథ రెడ్డి, ఈ.శ్రీనివాస్, ప్రవీణ్, డిడిఎల్ చారిటబుల్ ట్రస్ట్ వైస్ ఛైర్మన్ కిషోర్, సెక్రటరీ రామ్‌రాజ్, ట్రేజరర్ శ్రీధర్, సుశీల్, సంతోష్, శాంతానంద ప్రసాద్, అభిరామ్, అభిషేక్, వివిద పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన రఘుకు సన్మానం..బిఎంసి మేయర్ పారిజాత రెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15); బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా జి. రఘు గురువారం బాధ్యతలు స్వీకరించారు. బిఎంసి కమిషనర్ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు బదిలీపై వచ్చిన కమిషనర్ సుమన్ రావు ప్రస్తుత ఎంపీ ఎన్నికల దృష్టా శంషాబాద్ కు బదిలీ అయ్యారు. కార్పొరేషన్ అధికారులు ప్రజా ప్రతినిధులు కలిసి ఘనంగా సన్మానించి వీడ్కోలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది నూతన కమిషనర్ గా వచ్చిన రఘు ను స్వాగతించి మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఛైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి, ఆర్వో శేఖర్ రెడ్డి, మేనేజర్ నాగేష్ బాబు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి. తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఔట్ విధానం రద్దుచేసి మునిసిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

## నేడు జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 15); కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానం రద్దుచేసి మునిసిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26,000గా నిర్ణయించాలని కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 16 వ తేదీ శుక్రవారం నాడు జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సి ఐ టి యు ఆధ్వర్యంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ కు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి కిషన్ అన్నారు. ఈ సందర్భంగా డి. కిషన్ మాట్లాడుతూ... కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తి అయిన రైతాంగ కార్మిక ప్రజల సమస్యలు పరిష్కరించలేదని అనేక మోసపూరిత విధానాలతో కాలం వెళ్ళదీసిందని అన్నారు. అధికారంలోకి వస్తే ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి మాట తప్పిందని ఎద్దేవా చేశారు. నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట సాయికి చేరిందని కనీస వేతనం 26,000 నిర్ణయించక పోవడంతో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులకు ఉపాధి కరువైందని అన్నారు. ధరలను నియంత్రిస్తామని వాగ్దానం చేసిన భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం తన హయాంలోని ధరలు కనివిని ఎరగని రీతిలో పెరిగాయని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి మునిసిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ లో కనీస వేతనం 26,000గా నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మె భారత్ బంద్ లో మునిసిపల్ కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు సి హెచ్ యాదగిరి, బి బావమ్మ ,భారతమ్మ, లక్ష్మమ్మ ,కాళమ్మ, బోడ నరసింహ, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ మాస్టర్ మైండ్ విద్యార్థులను అభినందించిన పారిజాత

**జేఈఈ మెయిన్స్ పోటీలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను సన్మానించిన కాలేజీ యజమాన్యం**




బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 15); బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్న న్యూ మాస్టర్ మైండ్ జూనియర్ కళాశాలలో జేఈఈ మెయిన్స్ కి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది కార్యక్రమానికి హాజరైన పారిజాత నరసింహారెడ్డి, మీర్పేట్ పోలీస్ సీ ఐ కాశీ విశ్వనాథ్ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం జగన్మోహన్ రావు , డైరెక్టర్ పాండు, కాలేజీ సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

## పాశం కుమార్ యాదవ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్ 4 వ వార్డులో ప్రజల సమస్యల పరిష్కారానికి తమ వంతు చొరవ చూపడం జరుగుతుందని బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాశం కుమార్‌యాదవ్ అన్నారు. స్థానికంగా బోరు పని చేయకపోవడంతో ఆయన సొంత నిధులతో బోరును బాగు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ బస్తీలోని బోర్డు పాడైపోయి నీటి ఎద్దడితో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ మేరకు సమస్యను ప్రజలు తన దృష్టికి తీసుకురావడంతో రూ.32 వేల సొంత నిధులతో బోర్లకు మరమ్మతులు చేయించినట్లు వివరించారు. స్థానిక ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా తనకు తెలియజేయాలని వివరించారు. వాటి పరిష్కారానికి తన వంతు పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని చర్యలు తీసుకున్నట్లు వివరించారు.

# బీజేఎంసీలో ప్రశ్నార్థకంగా అవిశ్వాస తీర్మాణం

## - ఎప్పుడు చేస్తారోనని ఆసక్తిగా మారిన వైనం



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో జరగబోయే అవిశ్వాస తీర్మాణం నిలిచిపోయింది. గత నెల రోజులు నేడు, రేపు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని అవిశ్వాస తీర్మానం ఉంటుందని ఉత్కంఠగా ఎదురుచూస్తున్నా కార్పోరేషన్ ప్రజలు అవిశ్వాస తీర్మానం నిలిచిపోయిందని నీరుగారిపోయారు. ఇక అవిశ్వాసం ఎప్పుడు ఉంటుందో వేచి చూడాలి. అవిశ్వాసానికి సిద్ధంగా ఉన్న 16 మంది కార్పొరేటర్లు నిపుణుల సలహా మేరకు అడుగులు వేస్తున్నారని విశ్వసనీయ సమాచారం. కాగా స్థానికంగా మేయర్‌గా మహేందర్‌గౌడ్ కొనసాగుతారా అనే విషయం ప్రశ్నార్థకంగా మారిందని ప్రజలు చర్చించుకుంటున్నారు. చూడాలి మరి ఎప్పుడు ఈ అవిశ్వాసం తీర్మాణ ప్రక్రియ పూర్తవుతుందో

# జన ప్రియ అంగన్వాడీ కేంద్రంలో విటమిన్ ఏ వ్యాక్సినేషన్



బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 15); జన ప్రియ మహానగర అంగన్వాడీ కేంద్రంలో గురువారం విటమిన్ ఏ వ్యాక్సినేషన్ వేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జన ప్రియ మహానగర అంగన్వాడి కేంద్రంలో 9 నెలల వయస్సు ఉన్న పిల్లల నుండి ఐదు సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లల వరకు విటమిన్ ఏ వ్యాక్సినేషన్ వేయడం జరిగిందిని స్థానిక ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. సందర్భంగా స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి మాట్లాడుతూ... చిన్నపిల్లలకు ఎలాంటి సమస్యలు రాకుండా రేచీకటి కంటి సమస్యలు లేకుండా ఉండాలని పిల్లలకు విటమిన్ ఏ వ్యాక్సిన్ ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో 31 వ డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి రాజు అంగన్వాడీ టీచర్ సరోజ ఏ ఎన్ ఎం మంజుల, సంధ్య, ఆశా వర్కర్లు, సుజాత,సునీత, వసంత, అంగన్వాడీ తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడితేనే అనుకున్న లక్ష్యం సాధిస్తాం

- బట్టు నాగిరెడ్డి, మేడ్చల్ మున్సిపల్ కమిషనర్
- పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే

**అభ్యర్థులకు సూచనలు ఇచ్చిన కమిషనర్**

మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15) :ఒకరికి ఈ సమాజంలో అందరి కన్నా మిన్నగా కీర్తి ప్రతిష్టలతో తుల తూగడం వారి లక్ష్యం అయితే మరి కొందరికి తమకు నచ్చిన ఉద్యోగాన్ని సంపాదించు కోవడమే వారి లక్ష్యం అవుతుందని ఇలా చిన్నదైనా, పెద్దదైనా ఒక్కొక్కరికి ఒక్కో లక్ష్యం ఉంటుందని అటువంటి లక్ష్యాలను సాధించేవరకు యువత కష్టపడాలని అప్పుడే వారు అనుకున్న లక్ష్యాన్ని, ఉద్యోగాన్ని సాధిస్తారని ఈ సంవత్సరం పోటీ పరీక్షలకు హాజరయ్యే నిరుద్యోగులకు మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ బట్టు నాగిరెడ్డి సూర్య దినపత్రిక ద్వార సూచించారు. ప్రామాణికమైన మెటీరియల్, సబ్జెక్టు మీద అవగాహన, సరైన పుస్తకాలు చదివితే అనుకున్న ఉద్యోగం సాధిస్తారని యువత అనుకుంటే సాధించలేనిది అంటూ ఏదీ లేదని అన్నారు. 2016 గ్రూప్-2 నోటిఫికేషన్



పరీక్ష రాసి 2019లో మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన బట్టు నాగిరెడ్డి హుజూర్ నగర్ మున్సిపల్ కమిషనర్, నిజాంపేట్ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్, భువనగిరి మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహించి బుధవారం మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ మేడ్చల్ పట్టణంలోని నివసిస్తున్న ప్రజలు ఒక్క శానిటరీ సర్టిఫికెట్ కోసం మాత్రమే మున్సిపల్ కార్యాలయానికి రావాలని ఇతర ధృవీకరణ పత్రాలు ఆన్లైన్లోనే దరఖాస్తు చేసుకోవాలని మధ్యవర్తుల వద్దకు వెళ్లకుండా నేరుగా కార్యాలయానికి రావాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తను నేరుగా కలవచ్చని అత్యవసరం ఉంటే 7032898999 నంబర్‌కు కాల్ చేయాలని తెలిపారు.

# పరిగి మున్సిపల్ కమిషనర్‌గా వెంకటయ్య



పరిగి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15)ః పరిగి మున్సిపల్ కమిషనర్ గా వెంకటయ్య గురువారం భాద్యతలు స్వీకరించారు. ఇటీవల బదిలీలలో భాగంగా పరిగి లో విధులు నిర్వహిస్తున్న కమిషనర్ శ్రీనివాసన్ కొల్లాపూర్ వెళ్లగా ఆయన స్థానంలో నాగర్ కర్నూలు జిల్లా దేవరకొండ మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న వెంకటయ్య పరిగి మున్సిపల్ కమిషనర్ గా వచ్చారు. గురువారం పదవి భాద్యతలు చేపట్టారు. మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ పాలక వర్గం బదిలీ పై వెళ్లిన శ్రీనివాసన్ కు వీడ్కోలు సన్మానం చేసి కొత్తగా వచ్చిన కమిషనర్ కు స్వాగతం తెలిపారు.

# క్రీడా నైపుణ్యతతోనే ఉన్నత శిఖరాలకు

**– తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి జగదీశ్వర్ యాదవ్**

ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15) : క్రీడలతో ఆత్మస్థైర్యం పెంపొందుతుందని తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి జగదీశ్వర్ యాదవ్ తెలిపారు. మండలంలోని కొర్రెములలో ఈ నెల 12న శ్రీ రమేష్ హనుమాన్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రారంభమైన రాష్ట్రస్థాయి బాలికల కబడ్డీ పోటీలు గురువారంతో ముగిశాయి. ఈ పోటీల్లో ఫైనల్ మ్యాచ్లో రంగారెడ్డి, నల్లగొండ జట్లు తలపడగా నల్లగొండ బాలికల జట్టు గెలిచింది. ప్రథమస్థానం కైవసం చేసుకున్న జట్టుకు రూ.50 వేల నగదుతో పాటు కప్, ద్వితీయస్థానంలో నిలిచిన రంగారెడ్డి జట్టుకు రూ.30 వేల నగదుతో పాటు కప్ అందజేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ యాదవ్ మాట్లాడుతూ క్రీడలతో వ్యక్తిత్వ వికాసం, ఆత్మస్థైర్యం పెంపొందుతుందని గుర్తుచేశారు. క్రీడల్లో రాణించి ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలని క్రీడాకారులకు సూచించారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని చాటిముందుకు సాగాలన్నారు. గెలుపోటము లను సమానంగా స్వీకరించాలని, ఓడిన వారు గెలుపుకోసం, గెలిచిన వారు మరింత బాగా ఆడాలని తెలిపారు.



ఈ కార్యక్రమంలో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి మద్ది మహేందర్ రెడ్డి , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్ పర్సన్ రజినిసాయిచంద్, ఎంపీటీసీ బొడ్డు వినోదనాగార్జున్, మాజీ సర్పంచ్ ఓరుగంటి వెంకటేష్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కందుల రాజు, బద్దం కుమార్, శ్రీ రమేష్ హనుమాన్ యూత్ క్లబ్ సభ్యులు బొడ్డు పరమేష్, మెట్టు వెంకటేష్ యాదవ్, మనోజ్, టింకు, మల్లేష్, నర్సింగ్ రావు, మహేష్, శివ, శ్రీహరి, బాబు, నర్సింగ్, క్లబ్ సీనియర్ క్రీడాకారులు, ప్రజా ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

# పి.ఎం కిసాన్‌కు ఈ కెవైసి చేసుకోవాలి



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15)ః పట్టదారు పాస్ పుస్తకం వచ్చి వుండి పి.ఎం కిసాన్ డబ్బులు పడుతున్న రైతులు మరియు ఈ మధ్య కాలంలో కొత్తగా దరఖాస్తు చేసుకున్న రైతులు తప్పనిసరిగా ఈ.కె.వై సి చేసుకోవాలని అని వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీపత్ రెడ్డి అన్నారు. రైతులు ఈ.కె.వై.సి చేసుకొని యెడల వచ్చే 16 దఫా 2000 రూపాయలు మి ఖాతాలో పడవు అని అన్నారు. ఇందులో కొడీడ్, నందారం, నీటూరు, మాటూరు గ్రామాలలో ఈ కార్యక్రమం చేపట్టారు. అంతేకాకుండా ఆధార్ అనుసంధానం లేని బ్యాంకు ఖాతాలకు అనుసంధానం చేసుకోవాలని లేదా కొత్తగా పోస్ట్ ఆఫీస్ ఎకౌంటు తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ వ్యాది వారిని ప్రభుత్వం ఆదుకోవాలి

- బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మీసాల రాజేష్
- కిడ్నీ సమస్యతో పాటు కంటి చూపు కోల్పోయిన

**మల్లం శ్రీనివాస్ గౌడుకు అండగా నిలవడానికి దాతలు ముందుకు రావాలి**

ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్( ఫిబ్రవరి 15): కిడ్నీ సంబంధిత వ్యాధితో బాదపడుతున్న వారిని ప్రభుత్వం ఆదుకోవాలని పోచారం మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మీసాల రాజేష్ కుమార్ కోరారు. రెండు కిడ్నీలు చెడిపోయి, కిడ్నీమార్పిడి చికిత్స అనంతరం కంటి చూపు కోల్పోయిన మల్లం శ్రీనివాస్ గౌడ్ గత సంవత్సరం కాలంగా ప్రతి నెల వేలలో మందుల ఖర్చుతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న మీసాల రాజేష్ కుమార్ గురువారం శ్రీనివాస్ గౌడ్ ను కలసి 25వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరంన్నర కాలంగా కిడ్నీ వ్యాధితో పాటు కంటి చూపు కోల్పోయి ఎలాంటి పనిచేసుకోలేని దీన స్థితిలో కుటుంబ పెద్ద ఉండగా పిల్లల చదువులు, ప్రతి నెల మందులు, ఇలా ఆర్థిక ఇబ్బందులతో చిన్నబిన్నమైన కుటుంబానికి దాతలు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. ఇలాంటి దీనస్థితిలో ఉన్న కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న వారికి ప్రభుత్వం ప్రతి నెల 20వేల పెన్షన్ ఇవ్వాలని, దాతలు మల్లం శ్రీనివాస్ గౌడ్ అండగా నిలవాలనుకుంటున్న దాతలు ఆయన ఫోన్ నంబర్ 9908995869 సంప్రదించి మీ సహకారాన్ని అందించాలని కోరారు.



శ్రీనివాస్ గౌడ్‌కు ఆర్థిక సాయం అందిస్తున్న ఎస్సీ సెల్ అధ్యక్షుడు మీసాల రాజేష్.

# అక్రమ కట్టడాలపై వెంటనే చర్యలు తీసుకుంటాం

**: బట్టు నాగిరెడ్డి, మేడ్చల్ మున్సిపల్ కమిషనర్**



మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15) :గురువారం సూర్య దినపత్రికలో ప్రచురితమైన "కమిషనర్ సార్ అక్రమ కట్టడాలపై ఓ కన్నెయ్యండి !" కథనాన్ని పరిశీలించానని వెంటనే సదరు అక్రమ నిర్మాణాలకు నోటీసులు అందజేసి టాస్క్ ఫోర్స్ టీంకు సమాచారం అందజేసి కూల్చివేతలు చేపడతామని మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ బట్టు నాగిరెడ్డి తెలిపారు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలో ఏ అక్రమ కట్టడమైన ఆ కట్టడాన్ని నిర్మించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వారిపై మున్సిపల్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



సీసీ పనులకు శంకుస్థాపన చేస్తున్న చైర్మన్ ప్రణీత.

కీసర,మేజర్ న్యూస్: దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ చేశారు. మున్సిపల్ నిధులతో 8వ వార్డులో సి.సి రోడ్డు మరియు భూగర్భ మురికి కాలువ నిర్మాణంను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.రాజ మల్లయ్య , డి ఈ ఈ చిరంజీవులు, స్థానిక వార్డు కౌన్సిలర్ సంపన్నబోల్ స్వప్న, బీఆర్ఎస్ నాయకులు సంపన్ బోల్ హరిగౌడ్, మహ్మద్ ఖాజామియా, కాలని వాసులు, మహిళలు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి నివాళ్లు అర్పించిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



పరిగి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15)ః సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి సందర్భంగా గురువారం పరిగి పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అధ్వర్యంలో ఆయన నివాసంలో సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, ఎంపీపీ కరణం అరవింద్ రావు, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ అంతిగారి సురేందర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, కౌన్సిలర్లు వెంకటేష్, నాగేశ్వర్, మాదారం సర్పంచ్ రాములు నాయకులు మిర్ తాహిర్ అలీ ,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ ధర్మ భిక్షం గౌడ్ జయంతి వేడుకలు



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15): స్వాతంత్ర సమరయోధులు, ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు,మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం గౌడ్ 102వ జయంతి సందర్భంగా గురువారం, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో చెరువు కట్టపై ఆయన చిత్రపటానికి జిల్లా గీత పనివారుల సంఘం ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గీత పనివారుల సంఘం జిల్లా అధ్యక్షులు పి రాములు గౌడ్ హాజరై మాట్లాడుతూ మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ బొమ్మ గాని ధర్మభిక్షం గౌడ్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకై తుది శ్వాస వరకు పోరాడిన మహనీయులని కొనియాడారు. ప్రజల అభివృఎద్ధి కొరకు అహర్నిశలు కృఎషిచేసిన మాజీ పార్లమెంట్ సభ్యులు ధర్మబిక్షం గౌడ్ విగ్రహాన్ని నగరంలో ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే గీత పనివారుల కార్మికులకు వృఎత్తి కోసం ప్రతి గ్రామంలో 5 ఎకరాల భూమిని ఉచితంగా కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. సీనియర్ గౌడ సంఘం నాయకులు శ్రీశైలం గౌడ్ కామ్రేడ్ బొమ్మ గాని ధర్మభిక్షం గౌడ్ విగ్రహం ప్రతిష్టించడానికి సహకరిస్తాననడం అభినందనీయమని సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గీత పనివారుల సంఘం నాయకులు తాళ్ల మహేష్ గౌడ్, శ్రీశైలం గౌడ్ ,డొంకని యాదయ్య గౌడ్, నిరంజన్ గౌడ్ , గుర్జని యాదయ్య గౌడ్, పల్లె సత్తయ్య గౌడ్, నరసింహ గౌడ్, శంకర్ గౌడ్, రాజు గౌడ్, ఎరుకలి రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక బడ్జెట్ రూ.లు.56.67 కోట్ల

**మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో 2024-25 వార్షిక బడ్జెట్ కు ఆమోదం తెలిపారు**





బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 15); మీర్పేట్ మునిసిపల్ కార్పొరేషన్ వార్షిక బడ్జెట్ ను రూ.లు.56.67 కోట్లు గా కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్ అధ్యక్షతన, నగరపాలక సంస్థ కమిషనర్ బి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి పాలనాపరమైన చర్యలు తీసుకొనుటకు సంబంధించి 56.67 కోట్ల రూపాయలతో వార్షిక అంచనా బడ్జెట్ ప్రవేశపెట్టి ఆమోదం పొందడం జరిగింది అని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో మీర్పేట్ మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కీసర గోవర్ధన్ రెడ్డి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు నగరపాలక సంస్థ అధికారులు ఎస్ ఈ ఆంజనేయులు, ఏ ఈ ఈ లు శ్రీనివాసులు, మహిపాల్, మేనేజర్ వెంకట్ రెడ్డి, ఆర్వో అంజన్ రెడ్డి, టి పి ఓ దేవానంద్, అకౌంటెంట్ సుహాసిని, అన్ని విభాగాల సిబ్బంది, వివిధ పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు తదితరులు ,పాల్గొన్నారు.

## ఖాతాదారులు యూనియన్ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### యూనియన్ బ్యాంక్ మేనేజర్ బాలు మహేందర్



యాచారం మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 15)యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా ఖాతాదారులు బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ మేనేజర్ బాలు మహేందర్ కోరారు. గురువారం అనంతరంయాచారం మండల పరిధిలోని యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా మాల్ బ్రాంచ్ నందు ఖాతాదారుల సేవా దినోత్సవం వేడుకను కస్టమర్ లతో కలసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ..బ్యాంకు అందిస్తున్న సేవలను సిబ్బందితో కలిసి తమ కస్టమర్లకు తెలియజేశారు.బ్యాంక్ ద్వారా చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటుకు,రైతులకు కావు లోన్, వివిధ రకాల బ్యాంకుకు సంబంధించిన లోన్లను చేసుకునేందుకు వెసులుబాటు కల్పిస్తూ రుణాలు మంజూరు చేస్తుందనీ తెలిపారు.డిజిటల్ ద్వారా సాధారణ బ్యాంకింగ్ సమయాలకు మించి తెరిచి ఉంటాయి, తద్వారా కస్టమర్ ఎప్పుడైనా బ్యాంకింగ్ సౌకర్యాలను పొందడం సులభం. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సురక్షితంగా మరియు సురక్షితమైన పద్ధతిలో బ్యాంకింగ్ సేవలను పొందవచ్చు అని తెలిపారు. అనంతరం బ్యాంక్ మేనేజర్, సిబ్బందితో కలిసి ఖాతాదారులకు శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది,ఖాతాదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యాచారం మండలంలో సంత్ సేవాలాల్ మహారాజ్ ఘనంగా జయంతి వేడుకలు

**- బంజరాల ఆరాధ్య దైవం - ఎస్టి గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం కృషి - మాజీ ఎంపీపీ జ్యోతి శ్రీనివాస్ నాయక్**





యాచారం మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 15): యాచారం మండలంలో పలు గ్రామాలలో సంత్ సేవలాల్ మహారాజ్ 285 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గిరిజన బిడ్డల ఆరాధ్య దైవం. 19 76 సంవత్సరంలో బంజరులను ఎస్టీ జాబితాలో చేర్చారు.తక్కల్లపల్లి తండా సమీపంలో నక్క గుట్ట తండాలో సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గురువారం అనంతరం మాజీ ఎంపీపీ జ్యోతి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ గిరిజన గ్రామ పంచాయతీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృఎద్ధి కి కృఎషి చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారికంగా సేవాలాల్ జయంతి వేడుకలను ప్రకటించడం జరిగింది. ఆరోజు సెలవు దినంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం ముఖ్యమంత్రికి కృఎతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారి ఇస్లావత్ సింగ్ నాయక్ .కేతావత్ భాస్కర్ నాయక్. విస్లావత్ దేవ్జా నాయక్. ప్రభాకర్. నరేష్ .వినోద్. పురుషోత్తం. యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.మంతన్ గౌరెల్లి లో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిటిసి కొర్ర జ్యోతి అరవింద్ నాయక్ హాజరై మాట్లాడారు. సేవాలాల్ సేవలు మరువలేనివి. ఈ కార్యక్రమంలో గిరిజన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమ్మె జయప్రధం కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ర్యాలీ




అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ ఫిబ్రవరి 15 : దేశవ్యాప్త కార్మికుల సెమ్మెలో భాగంగా నిర్వహించే గ్రామీణ భారత్ బంధ్‌ను జయప్రధం చేయాలని కోరుతూ ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు అజ్మీర్ హరిసింగ్ నాయక్, ఏఐటియూసీ అబ్దుల్లాపూర్‌మెట్ మండల అధ్యక్షుడు దాసరి ప్రసాద్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం మెట్ కూడలీలో కార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికై అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెలో భాంగంగా నిర్వహిస్తున్న గ్రామీణ భారత్ బంధ్ కార్యక్రమాన్ని వివిద రంగాల ప్రజలు సంపూర్ణ మద్దతు తెలపాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ కార్మిక చట్టాలకు తూట్లు పొడుస్తుందన్నారు. ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే ఈ సమ్మెను విజయవంతం చేయాలన్నారు. గురువారం నిర్వహించే గ్రామీణ భారత్ బంధ్ కార్యక్రమంలో ప్రజలు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి నిరసన సెగను తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందోజు రవీంద్రచారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి ఎఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్, ఏఐటీసీ జిల్లా ఉపాధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరిసింగ్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ తొర్రూనూరి ప్రవీణ్ గౌడ్, నాయకులు దిగోజు వేణుగోపాల్, కేతరాజు నరసింహ, పొన్నాల యదగిరి, దాసరి ప్రసాద్, వట్టి నవనీత, నారాయణ రెడ్డి, దాదిమల్ల నారాయణ, వెంకన్న, పుల్లయ్య, చందన, నాగవల్లి, నిరంజన్, పగడాల మహేందర్,దేవమ్మ పాల్గొన్నారు.

## ఈ.ఎం.ఆర్.ఐ.గ్రీన్ హెల్త్ సర్వీస్ కార్యక్రమంకు సంబంధించి బ్రోచర్ ఆవిష్కరణ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఈ.ఎం.ఆర్.ఐ.గ్రీన్ హెల్త్ సర్వీసు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డైరెక్టర్ ఉషారెడ్డి,ఈ.ఎం.ఎల్.డిపార్టుమెంటు తరపున ఆనంద్‌కుమార్, 108 తరపున రంగారెడ్డి జిల్లా అధికారి రమేష్, స్కూల్ హెడ్ మాస్టర్ ఎం. శంకర్,వందేమాతరం ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి హెడ్మాస్టర్ మాధవరెడ్డి,స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు,మెడికల్ టెక్నీషియన్,పైలెట్‌లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్కూల్ హెచ్.ఎం.,ఉపాధ్యాయులు, విద్యార్థులు,మెడికల్ టెక్నిషియన్స్,పైలెట్లు పాల్గొన్నారు.



# చెరువులను మింగిన కబ్జాదారుల కోరలు పీకి వేస్తాం..కె.ఎల్.ఆర్

**- మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి - త్వరలో మంత్రి ఉత్తంకుమార్తో చెరువుల సుందరీకరణ అక్రమాలపై సమీక్ష**



బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 15); బడంగ్పేట్, మీర్పేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో మాయమైన చెరువులను మళ్లీ రిస్టోర్ చేసేలా కబ్జాదారులపై పిడి యాక్ట్ కేసులు నమోదు చేసేలా చర్యలు తీసుకుంటామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ... త్వరలో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెరువులను పరిశీలిస్తారని తెలిపారు. గతంలో ఉన్న చెరువుల విస్తీర్ణం ఎంత...? ఇప్పుడు ఉన్నది ఎంత...? భూ కబ్జాదారులు ఎవరు...? అధికారుల పాత్ర ఏమిటి...అని విషయాలపై అధికారులతో సమీక్ష నిర్వహింప చేస్తామని అన్నారు. చెరువుల పరిరక్షణ సమితి సహా పర్యావరణ పరిరక్షణ సభ్యులు స్వచ్ఛంద సంస్థలు అఖిలపక్ష నాయకులు పాల్గొని ఈ చెరువులో పునరుద్ధరణ కార్యక్రమానికి సహకరించాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కోరారు.

# పట్నం నూతన ఏసీపీగా కె.పీటర్ వాట్సాల రాజు



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15): ఇబ్రహీంపట్నం నూతన ఏసీపీగా కె.పీటర్ వాట్సాల రాజు గురువారం అధికారికంగా పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ శాంతి భద్రత చర్యలు కాపాడడానికి ప్రజలు సహకరించాలని పేర్కొన్నారు.

**వైభవంగా శ్రీ అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం**

# అధిక సంఖ్యలో హాజరైన భక్తులు





ఆమనగల్లు, మేజర్ న్యూస్ ఫిబ్రవరి 15 : మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం లోకకళ్యాణార్థము శ్రీ అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా అర్చకుల ఆధ్వర్యంలో వేదమంత్రాలతో ఘనంగా భక్తిశ్రద్ధలతో జరిపించారు. ఈ సందర్భంగా స్వామివారి కల్యాణాన్ని కనులారా చూసేందుకు శెట్టిపల్లి గ్రామస్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వెంకటేశ్వర స్వామి భక్తులు మహిళలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలివేలు మంగ వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని శెట్టిపల్లి మాజీ సర్పంచ్ గోదాదేవి సత్యం, ఆలయ చైర్మన్ శ్రీనివాస్, వ్యవస్థాపక ట్రస్ట్ కోట్ల సంధ్య జగన్మోహన్ దగ్గరుండి అర్చకులతో కళ్యాణాన్ని జరిపించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ వెంకటయ్య, గ్రామస్తులు చింతల శ్రీను, జంగా చారి, కృాఎష్ణ ప్రసాద్, కృాఎష్ణారావు, చంద్రమౌళి, అర్థం ప్రసాద్, నరసింహ, వెంకటాచారి, వెంకటయ్య, గుర్రం కేశవులు, మధు, సురేష్, మల్లేష్ తదితరుల పాల్గొన్నారు.

# మండల అభివృద్ధి కోసం కృషి

**ఎంపీడీవోను కోరిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సుధాకర్**



యాచారం మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 15): యాచారం మండల అభివృద్ధికి కృాషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ కోరారు. గురువారం అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిరుపేదలకు అందేటట్లు చూడాలని ఎంపీడీవోతో మాట్లాడారు. మండల అధికారులతో పాటు గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకొని మండల అభివృాఎద్ధి కోసం కృాఎషి చేస్తానని ఎంపీడీవో స్పష్టం చేశారు. నిరుపేదలకు ఏ పని అయిన సకాలంలో పనిచేసేటట్లు కృాఎషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జి ప్రవీణ్ రెడ్డి. డి పాండు అజయ్ కుమార్. ఏ జీవన్. వి శ్రీనివాస్. నందీశ్వర్. వి ఈదయ్య. జి లింగారెడ్డి .చీర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**యాచారం ఎంపీడీవో నరేందర్ రెడ్డికి శాలువాతో సన్మానం**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్**



యాచారం మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15): యాచారం మండలం ఎంపీడీవో నరేందర్ రెడ్డిని మండల పరిషత్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ గురువారం శుభాకాంక్షలు తెలిపారు. మండల అభివృాఎద్ధికి తోడ్పడాలని ఎంపీడీవోను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జి ప్రవీణ్ రెడ్డి .డి పాండు. వి అజయ్ కుమార్. ఏ జీవన్. వి శ్రీనివాస్. వి జి నందీశ్వర్. వి ఈదయ్య. జి లింగారెడ్డి చీర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసీల్దార్గా సునీత



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15): గురువారం ఇబ్రహీంపట్నం నూతన తహసిల్దార్ గా సునీత పదవి బాధ్యతలు చేప ట్టారు.గతంలో హయత్ నగర్ లో విధులను నిర్వహించి ఇబ్ర హీంపట్నం కు బదిలీ పై వచ్చారు. తహసిల్దార్ కార్యాల యంలో విలేకరులతో ఆమె మాట్లా డుతూ ప్రజలకు అందుబాటులో ఉండి రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తానని పేర్కొన్నారు. గతంలో ఇబ్రహీంపట్నం తహసిల్దార్ గా విధులు నిర్వహించిన అన్వర్ ఖాన్ షాబాద్ కు బదిలీ అయ్యారు.

# మల్లు రవికి ఎంపీ టికెట్ ఇవ్వండి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15 ) నాగర్ కర్నూల్ మాజీ పార్లమెంట్ సభ్యుడు, ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి డాక్టర్ మల్లు రవికి నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానం నుంచి ఎంపీ టికెట్ కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపిటిసి గుర్రం కేశవులు, మాజీ మండల అధ్యక్షుడు మండ్లీ రాములు .వసువుల మనయ్య.పార్టీ అధిష్టానాన్ని కోరారు. గురువారం . ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో. కేశవులు మాట్లాడుతూ 1991 నుంచి 34 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పార్టీని నమ్ముకొని అహర్నిశలు పనిచేస్తున్న వ్యక్తి డాక్టర్ మల్లు రవి అని అన్నారు. 2009 సంవత్సరంలో పార్టీ అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి అప్పుడు ఎంపీ టికెట్ ఇవ్వకున్నా పార్టీకి ఎంతగానో సేవ చేశారన్నారు. 2014-2018 సంవత్సరంలో పోటీచేసి పార్టీని నిలబెట్టిన వ్యక్తి అని కొనియాడారు. పార్లమెంట్ నియోజకవర్గం లో చిన్న పెద్ద తారతమ్యం లేకుండా అందరిని కలుపుకుపోతూ పిలిస్తే పలికే మల్లు రవి గా మంచి పేరు సంపాదించుకున్నారన్నారు. పార్టీ అధిష్టానం మరోసారి ఆలోచన చేసి నాగర్ కర్నూల్ పార్లమెంట్ టికెట్ మల్లు రవి కి.కేటాయించి పార్లమెంట్ నియోజకవర్గం మొత్తం తిరిగే విధంగా ప్రణాళిక రచించాలని ఆయన కోరారు.

# యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడుగా రావులకోల్ నరేష్ ప్రజాపతి



తుర్కయంజాలు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15): న్యూఢిల్లీలోని కాన్స్టిట్యూషనల్ క్లబ్ లో జరిగిన జాతీయ ఓబిసి సదస్సులో బీసీ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడిగా రావులకోల్ నరేష్ ప్రజాపతి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ ఒక నిరుపేద కుటుంబంలో పుట్టి విద్యార్థి నాయకునిగా యువజన నాయకునిగా అనేక సమస్యల పై పోరాటం చేసి ఎన్నో విజయాలు సాధించి ఉన్నత స్థాయికి వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడుగా ఎన్నికవడంతో నరేష్ కు మరింత బాధ్యత పెరిగిందన్నారు.అదే విధంగా నరేష్ సేవలు రాష్ట్రస్థాయిలో నుండి జాతీయ స్థాయిలో చేయాలని ఓబీసీ కులాలకు రావాల్సిన వాటాల గురించి కానీ, రిజర్వేషన్ అమలులో కూడా మరింత పోరాటం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధన్ రాజు గౌడ్, బొక్క వంశీధర్ రెడ్డి, కొండా సుధీర్ గౌడ్, సంరెడ్డి ప్రసూన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు శారీరకదారుఢ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయి






ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15 )క్రీడలు శారీరక ధారుఢ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని శెట్టి పల్లి మాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం అన్నారు. మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో గురువారం శ్రీ అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ ఓపెన్ టు ఆల్ శెట్టిపల్లి వాలీబాల్ టోర్నమెంట్ ను గ్రామ మాజీ సర్పంచ్ గోదాదేవి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన వాలీబాల్ క్రీడాకారులు పోటీలలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సత్యం మాట్లాడుతూ క్రీడలు ఆడటం వల్ల మానసిక ప్రశాంతత తో పాటు శరీర దారుఢ్యం ఏర్పడుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల కోసం అధికంగా నిధులు కేటాయించి గ్రామీణ ప్రాంతంలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని తెలిపారు.

